# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, మార్చి 12, 2024


HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు రాష్ట్రానికి అమిత్ షా

**హైదరాబాద్:** బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మంగళవారం నాటి రాష్ట్ర పర్యటన షెడ్యూల్ ఖరారైంది. పర్యటనలో భాగంగా... ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 1:20 నిమిషాలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45 నుంచి 2:45 వరకు ఇంపీరియల్ గార్డెన్‌లో బీజేపీ సోషల్ మీడియా వారియర్స్ మీటింగ్‌లో పాల్గొని వారికి అమిత్ షా దిశా నిర్దేశం చేయనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3:15 నుంచి 4:25 వరకు ఎల్‌బీ స్టేడియంలో నిర్వ హించే విజయ సంకల్ప సమ్మేళనంలో పాల్గొంటారు. బీజేపీ పోలింగ్ బూత్ కమిటీల అధ్యక్షులు, ఆ పై మండల, జిల్లా కమిటీల అధ్యక్షులు, నాయకులు పార్టీ కార్యకర్తలకు ఆయన మార్గ నిర్దేశం చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 వేల పోలింగ్ బూత్‌లు ఉండడంతో ఈ బూత్ కమిటీల అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, ఇతరనాయకులు.. మొత్తంగా దాదాపు 50-60 వేల మంది వరకు ఈ సమ్మేళనానికి హాజరయ్యే అవకాశాలున్నాయి.

- గాలి అనిల్ కుమార్‌కు జహీరాబాద్ బీఆర్ఎస్ టికెట్
- రెండు ఎన్నికల్లోనూ ఈ లోక్ సభా స్థానం బీఆర్ఎస్‌దే
- బీజేపీలో చేరి టికెట్ పొందిన సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్
- దీంతో బీఆర్ఎస్ నుంచి గాలి అనిల్ కుమార్‌కు టికెట్

# మెదక్‌లోనే గాలి
# జహీరాబాద్‌లోనైతే ఎద



### సిటింగ్ స్థానమైనా.. బీఆర్ఎస్‌కు సానుకూలత కరువు
### బలమైన అభ్యర్థులను వెదుకులాడుకునే పరిస్థితి?
### లోక్ సభ ఎన్నికల్లో ప్రధాన పోటీ బీజేపీ-కాంగ్రెస్ మధ్యనే?

జహీరాబాద్ ఎంపీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి ఖరారయ్యారు. రెండుసార్లు గెలిచిన బీబీ పాటిల్ ఇచ్చిన షాక్ నుంచి తేరుకున్న గులాబీ పార్టీ.. వచ్చే ఎన్నికల్లో తమ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్‌ను దాదాపుగా ఎంపిక చేసింది. 25 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్న గాలి అనిల్ కుమార్.. ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా సుపరిచితులే. తొలుత బీఆర్ఎస్ ఆ తర్వాత కాంగ్రెస్ లో ఉన్న ఆయన ఇటీవల ఎన్నికల ముందు మళ్లీ బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని పోయే అనిల్ కుమార్ ఉమ్మడి మెదక్‌లో బలమైన బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందినవారు. మరోవైపు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున మెదక్ నుంచి పోటీ చేసిన ఆయన బీజేపీ గాలిని తట్టుకుని, అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ను తట్టుకుని ఏకంగా 2.79 లక్షల ఓట్లు సాధించడం విశేషం. ఇక ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ లోనే కొనసాగిన గాలి అనిల్ కుమార్.. నర్సాపూర్ టికెట్ ను ఆశించారు. అది దక్కే అవకాశం లేకపోవడంతో బీఆర్ఎస్ లో చేరారు. వాస్తవానికి ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ తరఫున ఉమ్మడి మెదక్ జిల్లాలో మీడియాకు అడ్వర్టయిజ్ మెంట్లు ఇస్తూ గాలి అనిల్ కుమార్ ప్రజల్లోకి వెళ్లారు. అదే ఆయనను బలమైన నాయకుడిగా నిలిపింది.

### టికెట్ సరే..? మరి పరిస్థితులు?


రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని తట్టుకుంటూ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించడం బీఆర్ఎస్ కు కీలకం. ఒక విధంగా చెప్పాలంటే విషమ పరీక్ష. అందులోనూ ఉమ్మడి మెదక్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ కీలక నేత హరీశ్ రావు సొంత జిల్లా. అలాంటిచోట మెదక్ తో పాటు జహీరాబాద్ స్థానం కచ్చితంగా నెగ్గాల్సిందే. తెలంగాణ వచ్చాక జరిగిన గత రెండు ఎన్నికల్లోనూ ఈ రెండు సీట్లలో బీఆర్ఎస్ దే విజయఢంకా. మరిప్పుడు మెదక్ లో ఏమో కానీ.. జహీరాబాద్ టికెట్ గాలి అనిల్ కుమార్ కు ప్రకటించింది. వాస్తవానికి జహీరాబాద్ లో బీఆర్ఎస్ కు పట్టు తక్కువే. అయితే, కాలం కలిసిరావడంతో గతంలో నెగ్గింది. ఉమ్మడి మెదక్ లోని అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్, ఉమ్మడి నిజామాబాద్ లోని జుక్కల్, కామారెడ్డి, బాన్స్ వాడ, ఎల్లారెడ్డి అసెంబ్లీ సీట్లు దీని పరిధిలోకి వస్తాయి. నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ సాధించిన ఓట్లే జహీరాబాద్ లో గెలుపునకు కారణం అవుతున్నాయి. ఇలాంటిచోట గాలి అనిల్ కుమార్ కు టికెట్ దక్కడం ఓ విధంగా చెప్పుకోదగ్గదే అయినా.. గెలుపు మాత్రం అంత సులభంగా దక్కదు.

### మెదక్ నల్లేరు.. జహీరాబాద్ ఎదురీత

మెదక్ పార్లమెంటు స్థానంలో బలమైన నాయకుడిగా పేరున్న గాలి అనిల్ కుమార్.. జహీరాబాద్‌కు పూర్తిగా కొత్త. ఇక్కడ రెండుసార్లు గెలిచిన బీబీ పాటిల్ తన సామాజికవర్గం లింగాయత్ ఓట్లతో బలంగా ఉన్నారు. కేంద్రంలో మోదీ హవాను నమ్ముకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ శెట్కార్ కుటుంబానికి నారాయణఖేడ్ అడ్డా. ఇక్కడనుంచి పలుసార్లు గెలిచింది. జహీరాబాద్ తొలి ఎంపీ సురేశ్ శెట్కారే. దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న కుటుంబం వీరిది. కానీ, గాలి అనిల్ కుమార్ కు ఈ బలాలేవీ లేవు. ఓ విధంగా పూర్తిగా కొత్త. ఇప్పుడున్న పరిస్థితుల్లో మెదక్ ఎంపీగా అయితే నల్లేరు మీద నడకలా విజయం సాధించేవారనే అభిప్రాయం ఉంది. జహీరాబాద్ లో మాత్రం ఎదురీత తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

### అభ్యర్థులను వెదుకులాడుతూ..

సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలోకి వెళ్లిపోవడంతో జహీరాబాద్ లో బీఆర్ఎస్ అభ్యర్థులను వెదుక్కోవాల్సిన పరిస్థితి. ఇలాంటి సమయంలో గాలి అనిల్ కుమార్ వారికి అనుకోని వరంలా దొరికారనే చెప్పాలి. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో బీజేపీ ప్రభావం అధికంగా ఉందనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ ఎలాగూ రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీల మధ్యనే ప్రధానంగా పోటీ ఉంటుందని భావిస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ టికెట్‌ను ఆశించేవారే లేరు. ఇలాంటి సమయంలో గాలి అనిల్ కుమార్ లభించడం గమనార్హం. రాజకీయ జీవితంలో ప్రతిసారీ ప్రతిపక్షానికి పరిమితమైన ఆయనకు ఇప్పుడు దక్కిన అవకాశం మంచికో చెడుకో తెలియదు గానీ.. జహీరాబాద్ లో మాత్రం విజయానికి ఎదురీదాల్సిన పరిస్థితి ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.




## యాదాద్రిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అవమానం

**యాదగిరిగుట్ట:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు అవమానం జరిగింది. యాదాద్రీశుడి బ్రహ్మోత్సవాల సందర్భంగా తొలిపూజలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. సీఎంతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, కొండా సురేఖ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులు, మంత్రులకు ఆలయ పండితులు ఆశీర్వనం అందించారు. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, సురేఖ పీటలపై ఆసీనులయ్యారు. ఉపముఖ్యమంత్రి భట్టికి పీట లేకపోవడంతో కింద కూర్చుకున్నారు. కాగా, సీఎం దంపతులు, మంత్రులకు ఆలయ పండితులు కంకణధారణ చేసి, వేదాశీర్వచనం అందించారు.

## కలిసొచ్చిన నేల నుంచే కదన భేరి

- నేడు కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- పార్లమెంట్ ఎన్నికలకు అధినేత కేసీఆర్ శంఖారావం
- ఎస్సారార్ కళాశాల వేదికగా మరోసారి జంగ్‌సైరన్
- లక్ష మందితో బహిరంగసభ నిర్వహణకు ఏర్పాట్లు
- ఆది నుంచీ గులాబీలకు అండగా కరీంనగర్ ప్రజలు
- ఆసక్తిగా గమనిస్తున్న వివిధ రాజకీయ పార్టీలు

2 లో




# నేను గేట్లు తెరిస్తే.. బీఆర్ఎస్ ఉండదు

- మామాఅల్లుడు, తండ్రీకొడుకులే మిగులుతారు
- మణుగూరు ప్రజాదీవెన సభలో సీఎం
- మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు
- ఈ తీరును ఆ పార్టీ ఎమ్మెల్యేలే ఈసడించుకున్నారు
- అందుకే నాకు టచ్‌లోకి వస్తున్నారు..
- అండగా ఉంటామంటున్నారు
- మీ పిల్లి శాపాలకు ప్రభుత్వం కూలిపోదు
- 6 గ్యారంటీల్లో ఇప్పుడు ఐదో హామీ అమలు

**భద్రాద్రి కొత్తగూడెం:** బీఆర్ఎస్, బీజేపీ కలసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్ర చేస్తున్నాయని.. ఆ కుటిల ప్రయత్నాలను తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమకు టచ్‌లోకి వస్తున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాను ఒక్కసారి గేట్లు ఎత్తానంటే బీఆర్ఎస్‌లో తండ్రీకొడుకులు, మామా అల్లుడు తప్ప ఎవరూ మిగలరని వ్యాఖ్యానించారు. ఎక్కడ గుచ్చితే ఎక్కడ దిగుతుందో కూడా తెలుసని, తమతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో కాంగ్రెస్ నిర్వహించిన ప్రజాదీవెన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మహబూబాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరారు. సభలో రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. "పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని బీజేపీ నేత లక్ష్మణ్ ఎలా అంటారు? కేవలం ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుంది? బీఆర్ఎస్, బీజేపీ కలసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కూలదోయాలని ప్రయత్నిస్తున్నాయి. వారి కుటిల ప్రయత్నాలను తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాకు టచ్‌లోకి వచ్చారు. తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అప్పటి సీఎం కేసీఆర్‌ను కలవడం వీలు కాకపోయేదని.. మీరు సామాన్యులను కలుస్తూ ప్రజాపాలన తెచ్చారని నాకు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోకుండా తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాకు హామీ ఇచ్చారు. ఇప్పటికే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాకు మద్దతుగా నిలుస్తూ ఈ సభకు వచ్చారు. నేను ఒక్కసారి గేట్లు ఎత్తానంటే

## చేతులెత్తి మొక్కుతున్నాం..

**ఎమ్మెల్సీలుగా మా అభ్యర్థిత్వాన్ని ఆమోదించండి**

**గవర్నర్ తమిళిసైకి దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ విజ్ఞప్తి**



**హైదరాబాద్/పంజగుట్ట:** ఎమ్మెల్సీలుగా రాజ్యాంగబద్ధంగా నామినేటైన తమ అభ్యర్థిత్వాన్ని ఆమోదించాలని దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ.. గవర్నర్ తమిళిసైకి విజ్ఞప్తి చేశారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా తమ పేర్లను ఆమోదించాల్సిందిగా చేతులెత్తి మొక్కుతున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ సోమవారం రాజ్‌భవన్‌లో వినతిపత్రం సమర్పించారు. తమ విజ్ఞాపనతో పాటు ఇటీవల హైకోర్టు వెలువరించిన 88 పేజీల తీర్పు కాపీని కూడా జత చేసి గవర్నర్ కార్యాలయంలో అందజేశారు. తమను ఎమ్మెల్సీలుగా ఆమోదించాలని రాజ్‌భవన్ గేట్లకు మొక్కారు.

**రాజ్యాంగ ఉల్లంఘనపై హైకోర్టుకు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసినా, 55 రోజుల తర్వాత కేబినెట్ ప్రతిపాదనను గవర్నర్ తిరస్కరించారని దాసోజు శ్రవణ్ మీడియాకు తెలిపారు. అయితే తమ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించడంపై హైకోర్టును ఆశ్రయించామన్నారు. మరోవైపు కొత్త ప్రభుత్వం గవర్నర్ కోటాలో కోదండరాం, అమేర్ అలీఖాన్ పేర్లను ప్రతిపాదించగా గవర్నర్ ఆమోదించారన్నారు. ఈ మేరకు గెజిట్ కూడా విడుదల కాగా, కోదండరాం, అమేర్ అలీఖాన్‌లను నామినేట్ చేయడం రాజ్యాంగ ఉల్లంఘన అని హైకోర్టు పేర్కొందన్నారు. అట్టడుగు కులాలకు చెందిన తమకు న్యాయం చేయాలని దాసోజు గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. తాము ఇద్దరూ గతంలో బీజేపీ, దాని అనుబంధ విభాగాల్లో పనిచేశామని దాసోజు, కుర్రా సత్యనారాయణ తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.

# నేడు మంత్రిమండలి సమావేశం

## స్వయం సహాయక సంఘాల సదస్సు కూడా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

**హైదరాబాద్:** రాష్ట్ర మంత్రి మండలి సమావేశం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరగనుంది. లోక్‌సభ ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుండడంతో.. ఈ ఎన్నికలకు ముందు జరిగే క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. మహిళలకు వడ్డీ లేని రుణ పథకం పునరుద్ధరణ, స్వయం సహాయక సంఘాల మహిళలకు బీమా కల్పన, తదితర అంశాల ప్రాతిపదికన మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో భారీ మహిళా సదస్సును ప్రభుత్వం నిర్వహిస్తోంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పునఃప్రారంభిస్తున్న ఈ పథకానికి అవసరమైన నిధుల కేటాయింపుపై మంత్రిమండలిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 10 మండలాలకు సాగు, తాగునీరు అందించేందుకు నిర్మించనున్న నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ(లక్ష్మి) బ్యారేజీ కుంగుబాటు ఘటనపై జ్యుడిషియల్ విచారణ చేయించేందుకు నిర్ణయించిన ప్రభుత్వం.. దీనిపై చర్చించి ఆమోదించనుంది. రైతుభరోసా పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడానికి వీలుగా అవసరమైన మార్పుచేర్పులు చేయడంపైనా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పంటల బీమాను వచ్చే వానాకాలం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సైతం మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకాలపై ఇటీవల హైకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో.. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ఆచార్య కోదండరాం, సియాసత్ పత్రిక ఎడిటర్ ఆమిర్ అలీఖాన్‌ల పేర్లను మంత్రివర్గం మరోసారి గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కార్పొరేషన్లు లేని సామాజికవర్గాలు చాలా ఉన్నాయి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆయా సామాజికవర్గాలకు కొత్తగా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

**ఉద్యోగ సంఘాల సమస్యలపైనా..:** ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డీఏలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునే వీలుంది. మంత్రి మండలి సమావేశానికంటే ముందు ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన జీవో 317పై మంత్రి మండలి ఉప సంఘం సచివాలయంలో సమావేశం కానుంది. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఛైర్మన్‌గా ఉన్న ఈ ఉప సంఘంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులు. ఇటీవల హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీఐలో సీఎం రేవంత్‌రెడ్డి పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో భేటీ అయ్యి వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఉప సంఘం సమావేశంలో జీవో 317కు సంబంధించి మంత్రి మండలికి చేయాల్సిన సిఫార్సులపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం.

# నిషేధిత భూములకు పట్టాలిచ్చారు!

## ఎంపీ సంతోష్ సన్నిహితుడి పేరిట భూమి మార్పిడి
## భారాస హయాంలో ‘ధరణి’ అక్రమాలు
## కావాల్సినవారికి పట్టాలు రాసుకున్నారు: కోదండరెడ్డి
## స్పెషల్‌డ్రైవ్ ముగిసినా దరఖాస్తు చేసుకోవచ్చు: సునీల్‌కుమార్

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వాలు జాగీరుదార్లు, భూస్వాముల నుంచి వందల ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇస్తే.. 2014 తర్వాత నాటి భారాస ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను ఏర్పాటుచేసి తిరిగి ఆ భూములను భూస్వాముల పాల్జేసిందని ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి ఆరోపించారు. రాష్ట్ర సచివాలయం మీడియా సమావేశ మందిరంలో ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్‌కుమార్ సోమవారం విలేకరులతో మాట్లాడారు. కోదండరెడ్డి మాట్లాడుతూ.. “గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ నిర్వహణను ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించారు. భూముల నిర్వహణ అంతా నాడు ఆ సంస్థబీ ఐటీ, రెవెన్యూ శాఖల మధ్య ఉండేది. రెవెన్యూ వ్యవస్థను నాటి పాలకులు అస్తవ్యస్తం చేశారు. 2017 తర్వాత చాలామంది పేదలు భూములు కోల్పోయారు. నిషేధిత జాబితాలో ఉన్న భూమి ఎంపీ సంతోష్‌కు చెందిన వ్యక్తి పేరిట మారింది. ఒక గ్రామంలో అందరి భూములూ నిషేధిత జాబితాలో ఉండగా ఆ వ్యక్తికి మాత్రం పట్టా జారీచేశారు. దీనిపై పక్కా ఆధారాలున్నాయి. భారాస ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల్లో ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఏ రాష్ట్రంలో లేనంతగా తెలంగాణలో భూ కుంభకోణాలు జరిగాయి. అప్పట్లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకుడు భట్టివిక్రమార్కతో కలిసి మేం నాటి సీఎస్‌కు ఫిర్యాదు చేస్తే కనీస చర్యలు తీసుకోలేదు. పార్ట్–బీలో చేర్చిన 18 లక్షల ఎకరాలకు సంబంధించి హక్కులు కల్పిస్తాం. గ్రామస్థాయి నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు పరిపాలన వ్యవస్థను పునరుద్ధరిస్తాం. ఎన్నికల కోడ్ వచ్చినా ధరణి సమస్యల పరిష్కారం నిలిచిపోదు” అని పేర్కొన్నారు.

**లక్షకు పైగా దరఖాస్తుల పరిష్కారం..:** “స్పెషల్‌డ్రైవ్‌లో పరిష్కరించిన ధరణి పెండింగ్ దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్ చేసే ప్రక్రియ జరుగుతోంది. చాలాకాలంగా అవి అపరిష్కృతంగా ఉండగా ఇప్పుడు ఒక్కసారిగా కదలిక వచ్చింది. 2.46 లక్షల దరఖాస్తుల్లో లక్షకు పైగా పరిష్కరించగా పోర్టల్‌లో నమోదుకు తహసీల్దార్లు, ఆర్డీవోలకు లాగిన్లు ఇస్తున్నారు. దీనికోసమే స్పెషల్‌డ్రైవ్‌ను ప్రభుత్వం పొడిగించింది. ఈ డ్రైవ్‌తో సంబంధం లేకుండా భూ సమస్య ఉన్న వారెవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇది నిరంతర ప్రక్రియ” అని సునీల్‌కుమార్ పేర్కొన్నారు.

**స్పెషల్‌డ్రైవ్ పొడిగింపు..:** దరఖాస్తుల పరిష్కారానికి ఈ నెల ఒకటో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు చేపట్టిన స్పెషల్‌డ్రైవ్‌ను 17వ తేదీ వరకు పొడిగిస్తూ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ సోమవారం సర్క్యులర్ జారీచేశారు.

# ఇంకా ఐదురోజులే మిగిలింది

## ఆరు గ్యారంటీల అమలుపై ఎంపీ బండి సంజయ్
## జగిత్యాల జిల్లా మల్యాలలో ప్రజాహిత యాత్ర



**మల్యాల (చొప్పదండి)/కొండగట్టు:** కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు మిగిలింది ఇంకా ఐదు రోజులేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఊడ్చిపారేసినా ఆ పార్టీ గుణ పాఠం నేర్చుకోలేదన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పార్టీ అని మండిపడ్డారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ఆదివారం ప్రజాహిత యాత్ర చేపట్టిన ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంజయ్ మల్యాల మండల కేంద్రంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలు మాట నిలబెట్టుకుంటుందో? లేదో మరో ఐదురోజుల్లో తేలిపోతుందన్నారు. గ్యారంటీల అ మలుకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నారని, పార్లమెంట్ సమావేశాలకు తాను హాజరుకాలేదన్న విమర్శలు సరికాదని, లోక్‌సభ రికార్డులు పరిశీలిస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. మల్యాల మండలానికి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకోసం రూ.167 కోట్ల 42 లక్షలు, రోడ్ల నిర్మాణానికి రూ.72 కోట్ల 91 లక్షలు, మొక్కల పెంపకానికి రూ.88 కోట్ల 52 లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు.

# నేను గేట్లు తెరిస్తే.. బీఆర్ఎస్ ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్‌లో తండ్రీకొడుకులు, మామా అల్లుడు తప్ప ఎవరూ మిగలరు. మాతో అనవసరంగా గోక్కోవద్దు, గోక్కున్నోళ్లు ఎవరూ బాగుపడలేదు.

**కుమ్మక్కు రాజకీయాలు..:** బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ నాలుగు స్థానాలు, బీజేపీ తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినా.. అందులో ఒక పార్టీ అభ్యర్థిని ప్రకటించిన స్థానంలో ఇంకో పార్టీ ప్రకటించలేదు. ఆయా అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేసుకునేలా రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. సీఎం కేసీఆర్ సొంత జిల్లా మెదక్‌తోపాటు కవిత పోటీచేసిన నిజామాబాద్, కీలకమైన సికింద్రాబాద్ వంటి స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఇంకా ఎందుకు ప్రకటించలేదో చెప్పాలి. మోదీ, కేడీ కలసి కాంగ్రెస్‌ను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడుందని ప్రశ్నించిన వారు.. ఇప్పుడు ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ కార్యకర్తల కేరింతలు వింటే గుండె ఆగి చస్తారు.

**అదే పనిగా విమర్శలు:** ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుంటే.. అవేమీ చూడకుండా మా ప్రభుత్వంపై కేటీఆర్ సిగ్గులేకుండా విమర్శలు చేస్తున్నారు. ఉట్టి మీద పాల కోసం పిల్లి శాపాలు పెడితే ఉట్టి తెగదన్నట్టు.. అధికారం మీద యావతో కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్ అదే పనిగా విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు భద్రాచలం సీతారాముల సాక్షిగా ఐదో హామీని అమలు చేస్తున్నాం.

**అందుకే భద్రాచలంలో ప్రారంభించాం..**

తూర్పునే సూర్యుడు ఉదయిస్తాడు. అందుకే రాష్ట్రానికి తూర్పు దిక్కున ఉన్న భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గతంలో కేసీఆర్ ఇందిరమ్మ ఇళ్లు డబ్బా ఇళ్లంటూ విమర్శలు చేశారు. అన్ని హంగులతో డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని మాటలు చెప్పారు. కానీ పేదలెవరికీ ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారు. పేదలు సొంతింటి ముందు దర్జాగా నిలబడాలన్నదే మా లక్ష్యం. అందుకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించాం..” అని రేవంత్ వెల్లడించారు.

**గృహ నిర్మాణశాఖను పటిష్ఠం చేస్తున్నాం: మంత్రులు**

స్వతంత్ర భారత చరిత్రలో ఏ ప్రభుత్వం కట్టని విధంగా లక్షలాది ఇందిరమ్మ ఇళ్లను గత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిందని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరు చెప్పి గృహ నిర్మాణ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం గృహ నిర్మాణశాఖను పటిష్ఠం చేస్తోందని చెప్పారు. కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌ను నిర్మించి ఈ ప్రాంతానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఇక రాబోయే 35 రోజులు కార్యకర్తలు కష్టపడితే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు తథ్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సేవకులుగా ఎంత కష్టమైనా పడేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# కలిసొచ్చిన నేల నుంచే కదన భేరి



**హైదరాబాద్, మార్చి 11/కరీంనగర్:** లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తున్నది. ఉద్యమకాలం నుంచి కలిసొచ్చిన కరీంనగర్ గడ్డ మీద నుంచే పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు మరోసారి జంగ్‌సైరన్ మోగించనున్నారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో దాదాపు లక్ష మందితో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను ఖరారు చేసిన నేపథ్యంలో తమకు కలిసొచ్చిన గడ్డ నుంచే మొదటి సభను నిర్వహించాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది. అప్పటినుంచి ఈ సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు అహరహరం శ్రమిస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ తదితరులు నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఏర్పాట్లను, జన సమీకరణను అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముంగిట్లో నిర్వహిస్తున్న కదనభేరిని బీఆర్ఎస్ పార్టీ తన రాజకీయ ప్రస్థానంలో కీలకమైనదిగా భావిస్తున్నది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీచేసే జనాకర్షక నాయకులు లేని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తున్న నేపథ్యంలో ఈ సభ ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నది. కరీంనగర్ గడ్డ మరోసారి తెలంగాణ రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తుందని గులాబీ శ్రేణులు నిశ్చితాభిప్రాయంతో ఉన్నాయి. ఈ సభ వేయబోయే ముద్రను గులాబీ పార్టీ శ్రేణులతోపాటు రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు సైతం ఆసక్తిగా గమనిస్తున్నాయి.

**బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు:** గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్‌కే అన్ని వర్గాల ప్రజల మద్దతు లభించింది. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో మూడింట విజయం సాధించిన బీఆర్ఎస్ అన్ని పార్టీల కంటే అత్యధిక ఓట్లు సాధించడం విశేషం. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయంతో పనిచేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయం సాధ్యమవుతుందనే నమ్మకం బీఆర్ఎస్ పార్టీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తున్నది. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ అందరికంటే ముందుగానే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించింది. ఈసారి బీఆర్ఎస్ గెలుపు తథ్యమనే అభిప్రాయం ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తున్నది. మూడు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అప్పుడే వ్యతిరేకత మొదలైంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, అమలుచేస్తున్నవాటికి కూడా షరతులు వర్తింపజేయడం, రైతులకు పదేండ్ల నాటి కష్టాలు చూపించడం వంటి అనేక కారణాల రీత్యా కాంగ్రెస్ పాలనపై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్న కృతనిశ్చయంతో పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. పార్టీ క్యాడర్‌తో వినోద్‌కుమార్‌కు ఉన్న సత్సంబంధాలు, ప్రజల్లో ఉన్న ఇమేజీని గెలుపు బాటలో నడిపించేందుకు వినియోగించుకోవాలని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. 2014 నుంచి 2019 వరకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా బోయినపల్లి వినోద్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులను, ఇప్పటి బీజేపీ ఎంపీ బండి సంజయ్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపును సుసాధ్యం చేసుకోవాలని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

**కదనభేరిని జయప్రదం చేయాలి బీఎమ్మెల్యే గంగుల, ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్:** కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించే బీఆర్ఎస్ కదనభేరి సభకు పార్లమెంట్ పరిధిలోని ప్రజలు, రైతులు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కరీంనగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీ, కరీంనగర్ బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు.

# కోతల సర్కారుకు వాతలే

**2 లక్షల రుణమాఫీ, బోనస్ హామీ ఏమైంది?**
**సాగు వ్యతిరేక కాంగ్రెస్ విధానాలపై రైతుల్లో ఆగ్రహం**
**దించుడు నీకు, నీ గురువు చంద్రబాబుకు అలవాటు**
**ఓటుకు నోటు కేసులో పట్టపగలే దొరికిపోయినవ్**
**ప్రజలను నమ్ముకుంటం.. చిల్లర పనులు చెయ్యం**
**బజారు భాష కంటే హీనంగా సీఎం వ్యాఖ్యలు**
**సామాజిక న్యాయం డిప్యూటీ సీఎంకే దిక్కులేదు**
**ఎరుకల సామాజిక వర్గానికి గవర్నర్ అన్యాయం**
**మెదక్, సిద్దిపేట జిల్లాల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు**

> రేవంత్.. నిన్ను గద్దె దించుతమని అన్నదెవరు? దించుడు నీకు, నీ గురువు చంద్రబాబుకి అలవాటు. ఓటుకు నోటు కేసులో పట్టపగలు దొరికింది నువ్వు. అడ్డదారిలో నడవటం నీకు, నీ గురువుకు అలవాటు. మాకు ఆ ఆలోచన లేదు. మేం ప్రజలను నమ్ముకుంటం. చిల్లర చేష్టలు మాకు అవసరం లేదు. గిట్లనే హామీలు నెరవేర్చకపోతే 5 ఏండ్ల తర్వాత జనమే నిన్ను దించుతరు. – హరీశ్‌రావు



**సిద్దిపేట, మార్చి 11:** హామీలు అమలు చేయకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు కర్రుకాల్చి వాత పెట్టాలని ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనకు ఈ పార్లమెంట్ ఎన్నికలే రెఫరెండం అని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, గెలిచిన తర్వాత ఏమి చేశారని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై అంతటా చర్చ మొదలైందని చెప్పారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికలపై సిద్దిపేటలో జరిగిన సన్నాహక సమావేశంలో, మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటాయపల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, మూడు నెలల కాంగ్రెస్ పాలనలో హామీల అమలుపై శ్రద్ధ చూపటం లేదని ఆరోపించారు. రైతులు సమస్యలతో అల్లాడుతున్నారని, పొలాలకు నీరందక పరేషాన్‌లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ‘డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానన్న హామీ ఏమైంది? వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు 13 హామీలు ఎకడ పోయాయి? మా అకచెల్లెళ్లకు ఇస్తానన్న రూ.2,500 ఎకడపోయాయి? మా అవ్వాతాతలకు ఇచ్చే రూ.4 వేల పెన్షన్ ఎకడ? రేవంత్ రెడ్డి’ అని నిలదీశారు. హామీలు ఎగ్గొట్టే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన ఉండే, తెలంగాణ హక్కులపై నిరంతరం గళమెత్తే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఢిల్లీలో తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలంటే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ బలంగా ఉండాలని అన్నారు. ఎన్నడైనా జై తెలంగాణ అన్న ముఖమా? అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ కోసం తాను 4 నెలలు జైల్లో ఉన్నానని అన్నారు. ‘తెలంగాణ ప్రజల కోసం కొట్లాడే పార్టీ బీఆర్ఎస్. ఈ పార్టీని లేకుండా చేద్దామనుకుం టున్నరు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుంది’ అని స్పష్టం చేశారు.

**డిప్యూటీ సీఎంకే సామాజిక న్యాయం లేదు:** కాంగ్రెస్ పాలనలో సామాజిక న్యాయం సాక్షాత్తు ఆ పార్టీ ఉపముఖ్యమంత్రికే దొరకటం లేదని, ఇక సామాన్యుడికి ఏం దొరుకుతుందని హరీశ్‌రావు విమర్శించారు. ‘కాంగ్రెస్ పాలనకు ఈ పార్లమెంట్ ఎన్నికలే రెఫరెండం అని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారు. అసలు వీళ్లు ఏం చేశారు? కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై అంతటా చర్చ మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసింది. బీజేపీ తెలంగాణకు ఏ ఒక్క జాతీయ ప్రాజెక్టు, ఒక్క మెడికల్ కళాశాల, నవోదయ విద్యాలయం ఇవ్వలేదు’ అని వెల్లడించారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా రాదని హరీశ్ ఎద్దేవా చేశారు.



# అట్టడుగున తెలంగాణ డిస్కంలు

## మొత్తం 53లో రాష్ట్ర సంస్థలకు 44, 46 ర్యాంకులు.. ఆర్థిక నిర్వహణ అధ్వానం.. అప్పులు, నష్టాలు అధికం పీఎఫ్‌సీ నివేదికలో వెల్లడి

**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా ‘విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల పనితీరుతో పోలిస్తే తెలంగాణ సంస్థలు అట్టడుగున ఉన్నాయి. వివిధ విభాగాల్లో కనబరిచిన పనితీరు ఆధారంగా 2022–23 ఆర్థిక సంవత్సరానికి ఈ ర్యాంకులను జాతీయ విద్యుత్ ఆర్థిక సంస్థ(పీఎఫ్‌సీ) సోమవారం విడుదల చేసింది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులు డిస్కంలకు అప్పులు ఇవ్వాలన్నా ఈ ర్యాంకులనే పరిగణనలోకి తీసుకుంటాయి. తెలంగాణలోని రెండు సంస్థలకు ‘సి’ గ్రేడ్ లభించింది. వరంగల్ కేంద్రంగా ఉన్న ఉత్తర తెలంగాణ డిస్కంకు 46, హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ డిస్కంకు 44వ ర్యాంకు లభించింది.

**ఒడిశా, బిహార్ కన్నా వెనుకబాటు..**

మొత్తం 53 డిస్కంల పనితీరును జాతీయ స్థాయిలో మదింపు చేస్తే.. ముంబయి, ఢిల్లీ, గుజరాత్, ఒడిశా, హరియాణాకు చెందిన 14 సంస్థలకు మాత్రమే ‘ఏ ప్లస్’ గ్రేడ్ లభించింది. మరో 4 ‘ఏ’, 7 డిస్కంలకు ‘బి’, 13కి ‘బి మైనస్’, 11 సంస్థలకు సి, మిగిలిన వాటికి సీ మైనస్ ర్యాంకు వచ్చింది. తెలంగాణకన్నా వెనుకబడిన రాష్ట్రాలైన ఒడిశా, బిహార్ వంటి రాష్ట్రాల డిస్కంలు సైతం ర్యాంకింగులో ఉన్నతస్థాయిలో ఉండటం గమ నార్హం. దక్షిణ డిస్కంకు 19.9, ఉత్తర డిస్కంకు 17.9 శాతం పర్సంటైల్ మాత్రమే వచ్చింది. ప్రభుత్వ కార్యాలయాలు, పథకాలకు వాడుతున్న కరెంటు బిల్లుల సొమ్మును చెల్లించకపోవడంతో తెలంగాణ డిస్కంలకు మార్కులు రాలేదు. ఒక యూనిట్ విద్యుత్ సరఫరాకు అవుతున్న సగటు వ్యయం (ఏసీఎస్)తో పోలిస్తే ఎంత సగటు ఆదాయం (ఏఆర్ఆర్) వస్తుందనేది డిస్కం పనితీరు ను వివరిస్తుంది. దేశంలో ఏసీఎస్, ఏఆర్ఆర్‌ల మధ్య రూపాయికి మించి లోటు ఉన్న డిస్కంలు చాలా తక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలోని దక్షిణ డిస్కంలో రూపాయి 8 పైసలు, ఉత్తర డిస్కంలో రూపాయి 19 పైసలు ఆదాయం తక్కువగా వస్తోంది. అందువల్ల నష్టాలు పెరిగిపో తున్నాయి. ఉత్తర (22.2%), దక్షిణ(17.2%) డిస్కంలలో కరెంటు సరఫరా, పంపిణీ, వాణిజ్య (ఏటీసీ) నష్టా లు అంతకు ముందు సంవత్సరం కన్నా పెరి గాయి. కరెంటు బిల్లుల వసూలు సామర్థ్యం కేటగి రీ లో 5 మార్కులుంటే ఉత్తర డిస్కంకు సున్నా వచ్చాయి.

# టీఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జగదీశ్వర్



**హైదరాబాబాద్:** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల (టీఎన్జీవో)ల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రస్తుత ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఎన్నికయ్యారు. సోమవారం టీఎన్జీవోల భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి కస్తూరి వెంకటేశ్వర్లు, ముజీబ్, లక్ష్మణ్, కిషన్, నరేందర్ పోటీ పడుతున్నారు. దీంతో త్వరలో ఎన్నికలు నిర్వహించి ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. తనకు మద్దతిచ్చిన అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఇతర నేతలకు జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నిద్ర వ్యవస్థలో వైఎస్ఆర్ పార్టీ మండల నాయకులు

**కార్యకర్తలను కలుపుకొని పోండి లేదా మండలం చేజారి పోద్ది.సర్పంచ్ కొండారెడ్డి**

**ఒకరిని ఇద్దరినీ పక్కన పెట్టుకుని రాజకీయం చేస్తే కుదరదు**

**పార్టీ కార్యకర్తలను పట్టించుకోని మండల నాయకులు**



పొన్నలూరు: పొన్నలూరు మండలం కోటపాడు సర్పంచ్ అన్నం కొండారెడ్డి రాష్ట్ర మంత్రి ఆదిముల సురేష్ కి ఒక విన్నపము అండి పొన్నలూరు మండలంలో మీకు కుడి ,ఎడమ మాత్రమే కాదు మండల నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు వారిని కూడా గమనించాలి వారి కష్టాలు కూడా మీరు గమనించాలి. అలా గమనించకపోతే మండలం చెయ్యి జారి పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో ఇద్దరు ఇన్చార్జులు వారిని మాత్రమే గమనించి ఇబ్బందులు తెచ్చుకున్నారు. దయచేసి మళ్లీ ఆ పరిస్థితి తెచ్చుకోవద్దండి. మండలంలో ఉండే సర్పంచులు ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్ పార్టీ నమ్ముకొని ఎంతోమంది ఉన్నారు. వారిని కూడా మీరు గమనించాలి వారి కష్టాలు కూడా తీర్చాలి. ఒకరిని లేదా ఇద్దరినీ నమ్ముకుంటే మండలం చెయ్యి జారి పరిస్థితి ఏర్పడుతుంది మీరు ఇది గమనించుకొని ప్రతి ఒక్కరిని కలుపుకొని పోవాలి అప్పుడే గెలుపుకి వరిస్తుంది. అని కోటపాడు సర్పంచి ఆవేదన వ్యక్తం చేశారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ట్రస్ట్ ధర్మకర్త మండలి డైరెక్టర్‌గా బద్దం ధనుంజయ్ గౌడ్

## ఆలయ చైర్మన్ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ఆధ్వర్యంలో ఏకగ్రీవ ఎన్నిక

నాగోల్:- మార్చ్ 11బీ( వాయిస్ టూ డే) నాగోల్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ట్రస్ట్ ధర్మకర్త మండలి చైర్మన్ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ట్రస్ట్ ధర్మకర్త మండలి డైరెక్టర్ గా తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ధర్మకర్తగా తన సేవలను వినియోగించుకోవాలని దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తూ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు అనేక సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న బద్దం ధనుంజయ్ గౌడ్ ని ట్రస్ట్ ధర్మకర్త మండలి డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయం లో కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కార్పొరేటర్లతో కలిసి చెక్కుల పంపిణి చెసారు. ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లడుతూ ఉప్పల్ సర్కిల్ పరిధిలోని 134 మందికి కళ్యాణాలక్ష్మి/షాదిముబారక్ పధకం కింద మొత్తం 1కోటి34లక్షల15,544 రూపాయలను ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి లబ్ధిదారులకు ఆ మొత్తం చెక్కులను అందజేసారు. పేదల ఇండ్లలో జరుగుతున్న పెండ్లిళ్లకు ఆడపడుచు కట్నంగా కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ చెక్ లు నేరుగా తమ చెంతకే చేరుతుండడంతో నారి లోకం హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో వాణి రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ ,మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జేన్ శేఖర్,చిల్కనగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్,హబ్సిగుడా కార్పొరేటర్ చేతనా హరీష్,రామాంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణీ బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమం లొ పాల్గోన్నారు.



# మెరుగైన వైద్యం లక్ష్యంతోనే బస్తీ దవాఖానాలు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చర్లపల్లి డివిజన్ ఈసి నగర్ లో ఈ రొజు బస్తీ దావఖానా ప్రారంబోత్సవ కార్యాక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తో కలిసి బస్తీ దావఖానా ప్రారంభోత్సవం చేసారు. ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లడుతూ పేద, మద్యతరగతి కుటుంభాలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు బస్తీ దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని , ప్రజలందరు సద్వినియోగం చేసుకుకోవాలన్నారు. వైద్యం కోసం పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా బస్తీలలో దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బస్తీ దవఖానాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రస్తుతం చిన్న, చిన్న అనారోగ్య సమస్యలకు కూడా పైవేటు ఆసుపత్రులలో వేలాదిరూపాయల ఖర్చు అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డి ఎం హెచ్ ఓ రఘునందన్ స్వామి ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన రజితపరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్‌లోని పలు కాలనీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాయిరామ్ కాలనీ రెడ్డి మహిళా సమైక్య అద్వర్యం లో,లక్ష్మీనారాయణ కాలనీ తదితర ప్రాంతాలలో జరిగిన వేడుకలలో రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సునీత, సువర్ణ ,ప్రమోద, రామ ,ప్రేమలత, మమతా, ఉమా రాణి,అనిత రాణి జోతి చంద్ర కళ, రజిత, అరుణ వినోద, లూకాస్, దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,వి నాగలక్ష్మి ,పి పుష్ప, ఉష, శిరీష, జయ, వినోద, గీతారెడ్డి, పుష్పావతి, ఇంకా ఝాన్సీ అజిత వరలక్ష్మి బాలమణి సుశీల ఆదిలక్ష్మి స్వాతి స్వప్న పద్మశ్రీ లావణ్య అనిత లూర్దు మేరీ జానకమ్మ దివ్య, పి సుధాకర్, జకీర్, సురేందర్ రెడ్డి, నిరంజన్ రావు, వి ప్రసాద్,పెద్ద వెంకటరెడ్డి, అరవింద్ మీసాల రాములు, కేశవరెడ్డి పాల్గొన్నారు.

# టీడీపీలోకి ఆగని వలసలు: ఎమ్మెల్యే స్వామి



పొన్నలూరు మండలం తెలుగుదేశం పార్టీలోకి నియోజకవర్గ వ్యాప్తంగా వలసల పరంపర కొనసాగుతూనే ఉందని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డా. డోల శ్రీ బాలవీరంజనేయ స్వామి అన్నారు. మండలంలోని చౌటపాలెం గ్రామంలో 10 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక టీడీపీ నాయకులు ఉన్నం శ్రీను, పాతూరి కోటయ్య ఆధ్వర్యంలో నన్నం చెన్న కేశవులు తోపాటు మరో 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో కలవడం గ్రామంలో కొత్త ఉరకలకు అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ చౌటపాలెం గ్రామంలో ఉన్న ప్రతి వ్యక్తితో మంచి అనుబంధం ఉందన్నారు. గ్రామంలోనే కాకుండా మండల వ్యాప్తంగా సైడు కాలువల సమస్యలు వున్నాయని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదట పూర్తిచేసేది సైడు కాలువల నిర్మాణం అని తెలిపారు. విద్యావంతులు అయిన చెన్న కేసవుల తోపాటు చేరిన 10 కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఖచ్చితంగా ఉంటుందని అందరూ సమిష్టి కృషితో రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓట్ వేసి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్లు కర్ణా కోటిరెడ్డి, గుమ్మళ్ల వెంకట్రావు, అనుమోలు రాజారమేష్,మండవ మురళి, ఉన్నం బసవయ్య, నన్నం చెన్నయ్యతోపాటు పలుగ్రామల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జానకంపేట్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర

## స్వామి దీవెనలు ప్రజలపై ఉండాలి: కాట సుధా శ్రీనివాస్ గౌడ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: అమీన్ పూర్ మండలం జానకంపేట్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సుధా ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి బైక్ ర్యాలీ

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల

వాయిస్ టుడే న్యూస్, మర్చి 11 మేడిపల్లి : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లన్న గుడి నుండి బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ఏర్పాటు చేసిన మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండలం ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి పాల్గొని దాదాపు 200 బైక్లతో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి ఘట్కేసర్ మున్సిపల్ చేరుకొని ఈటల రాజేందర్ చేతుల మీదుగా డాక్టర్ బి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మున్సిపల్ వివిధ శాఖల మోర్చలు, మహిళా మోర్చలు, మండల నాయకులు, యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముస్లిం సోదరీ సోదరమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, మార్చి 11 వాయిస్ టుడే న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ మసం ప్రారంభోత్సవం సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తి శ్రద్ధలతో పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతిదినం రోజా (ఉపవాసాలు) తరావి,నమాజ్లతో ముస్లిం ప్రజలందరు విజయవంతంగా పూర్తిచేసుకోవాలని ఆకాంక్షించారు.

# ఓనర్ షిప్‌ను మార్చేందుకు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ జిహెచ్ఎంసి తిమింగలం రాధాకృష్ణ

## ఉప్పల్లో టాక్స్ రెవిన్యూ విషయంలో పలు అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్యాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సరూర్నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో అధిక మొత్తంలో లంచం డిమాండ్ చేసి కొద్దిమేర లంచం తీసుకుంటూ జిహెచ్ఎంసి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ ఏసీబీ అధికారులకు రెడ్ హాండ్ గా పట్టుబడ్డారు. ఇటీవలనే సరూర్నగర్ లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా జాయిన్ అయిన రాధాకృష్ణ సర్కిల్ పరిధిలో ప్లాట్ల యజమానుల రెవిన్యూ విషయంలో పలువురు వద్ద అధిక మొత్తంలో లంచాలు తీసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో ఓ ప్లాట్ ఓనర్ షిప్ ను మార్చేందుకు రెవిన్యూ టాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఓనర్ వద్ద ఎనిమిది వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని సదరు ఓనర్ ఏసీబీ అధికారులకు చెప్పి, ట్యాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణకు డబ్బులిస్తూ ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండ్ గా పట్టించారు. ఏసీబీ అధికారులు నిందితున్ని నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. కాగా రాధాకృష్ణ ఇటీవల ఉప్పల్ జిహెచ్ఎంసి లో పనిచేసి రెవిన్యూ టాక్స విషయంలో పలు అవకతవకలలో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు వినికిడి.

# చిల్డ్రన్స్ హోమ్ నుంచి బాలుడు అదృశ్యం



సికింద్రాబాద్, మార్చ్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడి అదృశ్యమైన సంఘటన వెలుగు చూసింది. ఎస్ ఐ సబితా కథనం ప్రకారం.. వారాసిగూడకు చెందిన జాప్తాన్ బాబు (14) సైదాబాద్ చిల్డ్రన్స్ హోమ్ నుంచి పరారయినట్లు మమత (తల్లి) ఫిర్యాదు చేశారనీ, గతంలో కూడా ఇంటి నుంచి రెండుసార్లు ఇలాగే వెళ్లిపోయాడని.. ఈసారి అన్ని చోట్లా వెతికినా ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఎవరైనా పై ఫొటోలో ఉన్న అబ్బాయిని గుర్తుపట్టిన వారు తమను సంప్రదించాలని ఎస్సై కోరారు.

# ప్రజలంతా మోదీ కుటుంబసభ్యులే: బిజెపి నేత గౌతమ్‌రావు

అంబర్ పేట:- మార్చ్ 11బీ ( వాయిస్ టూ డే) స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా భారతదేశంలో ఇంకా పేదరికం అలాగే ఉందని ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశం గానే ఉంటుందంటే అది కేవలం కుటుంబ పాలన ఉన్నటువంటి పార్టీలు అధికారంలోకి రావడం వల్లనేనని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు ఆరోపించారు.

అంబర్పేట్ లోని డిడి కాలనీలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు ఆధ్వర్యంలో నేను మోడీ కుటుంబ సభ్యుడిని అంటూ ప్లకార్డులు పట్టుకొని బిజెపి నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ భారతదేశంలో ఒక బీజేపీ మినహాయించుకుని మిగతా అన్ని పార్టీలు కూడా ఒక కుటుంబ ఆధారంగా ఒక వ్యక్తి ఆధారంగా నిర్వహించిన పార్టీలేనని అవి ఆ విధంగానే నడుస్తున్నాయన్నారు.. ఈ పార్టీలన్నీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని వారి కుటుంబ బాగోగులు వారి వంశపారపర్యంగా కుటుంబ సభ్యులు అధికారంలోకి రావడానికి




ప్రయత్నిస్తున్నారు తప్ప దేశంలోని 140 కోట్ల ప్రజల బాగోగులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.. భారతీయ జనతా పార్టీ నాయకుడు నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి సమానమైన రాజకీయ ఆర్థిక ఫలాలను అందజేస్తున్నారని తెలిపారు...

భారతదేశ ప్రధానమంత్రిగా ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న నరేంద్ర మోడీ వెంటనే మేమందరము కూడా అంటూ ప్రజలందరూ అడుగడుగునా మాకు మద్దతు తెలుపుతున్నారు భారతీయులం కూడా మోడీ కుటుంబ సభ్యుల మైన అంటూ భరోసానిస్తున్నారని కార్యకర్తలుగా మీరు కష్టపడండి మోడీ వెంట మేముంటామంటూ ప్రజలిస్తున్న మనోధైర్యంతో ముందుకు వెళ్తున్నామని మరోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ హరి చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కృష్ణా గౌడ్, డివిజన్ అధ్యక్షుడు చుక్కా జగన్, పుట్ట పాండురంగయ్య, హరి, రాంరెడ్డి,మిరియాల రమేష్,అడపా చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదుకు గడువు పొడిగింపు

సికింద్రాబాద్, మార్చ్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు గడువును ఈనెల 15 వ తేదీ వరకు పొడిగించినట్లు సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. శివరాత్రి, శని, ఆదివారాల్లో బ్యాంకులు పని చేయని కారణంగా చాలామంది జర్నలిస్టులు డీడీలు తీయలేక పోయారని, అందుకే చాలా మంది జర్నలిస్టులు సభ్యత్వం పొందేందుకు గడువు పొడిగించాలని చేసిన విజ్ఞప్తి మేరకు సభ్యత్వ నమోదుకు మరో మూడు రోజులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానికంగా కనీసం ఐదేళ్లు జర్నలిస్టుగా పనిచేసిన సర్వీస్ ఆధారాలతో పాటు ప్రస్తుతం పని చేస్తున్నట్లు ధృవీకరణ పత్రం (ఐడీ కార్డు, అక్రెడిటేషన్ కార్డు లేదా సంస్థ నుంచి అపాయింట్మెంట్, సర్వీస్ లెటర్) తో పాటు స్థానిక నివాస ధృవీకరణ (ఆధార్ కార్డు లేదా గ్యాస్ బిల్, కరెంట్ బిల్లు), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని వారు సూచించారు. వీటితో పాటు "ది గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ" లేదా Greater Hyd Journalists MAC Housing society పేరిట రూ.1050 బ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్(డీడీ) తీసి దరఖాస్తు ఫారానికి జత చేయాలని కోరారు. దరఖాస్తు ఫారాలు వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి దగ్గరలో ఉన్న టీవీ కాలనీ ఫేస్ 4, ప్లాట్ నెంబర్ 198లో గల సొసైటీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు లభిస్తాయని, అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వానికి కావలసిన సర్వీస్ ఆధారాలు, డీడీ తీసుకుని వచ్చి దరఖాస్తు నింపి సమర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 9100933723, 9393353519 లను సంప్రదించాలని కోరారు.




## డివిజన్ల అభివృద్ధికి పెద్దపీట

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: బల్దియా పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా గా నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని పటాన్చెరు సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీలో 68 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించి తలపెట్టిన సిసి రోడ్ల పనులకు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్లో పరిధిలో పురాతన రహదారులు తొలగించి నూతన రోడ్లు నిర్మించడంతోపాటు నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరుకల సమస్యలు పరిష్కరిస్తాం

### మంత్రి పొన్నం ప్రభాకర్



సికింద్రాబాద్, మార్చ్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో ఎరుకల కులస్తులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. సోమవారం బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఎరుకల సమస్యలపై తెలంగాణ ఎరుకల సంఘం కుర్ర రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లోకిని రాజు నేతృతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎరుకల కులస్తుల స్థితిగతులు తెలుసు అని ఒక రోజు కూర్చొని అన్ని విషయాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ఎరుకల సంఘం కుర్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా 138 పందుల సహకార సంఘాలకు ప్రభుత్వ భూములు కేటాయించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని అమలు చేయాలన్నారు. గ్రూప్1,2,3,4 ఉద్యోగాలు పొందడానికి ప్రత్యేకంగా హైదరాబాద్ కేంద్రంగా ఏకలవ్య కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎరుకల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ తో పాటు ప్రత్యేక ఎస్టి కమిషన్ ఏర్పాటు చేసి ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారికే చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో కోనేటి నరసింహ, గోపాల్, వనం రమేష్, పాత పల్లి నరసింహ,కూతాడి సురేష్, రుద్రాక్షి నరసింహ, రాయపురం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఆర్జీల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### అధికారులకు డిప్యూటీ మేయర్ ఆదేశం



సికింద్రాబాద్ మార్చ్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజావాణి ఆర్జీల సత్వర పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను డిప్యూటీ మేయర్ కు విన్న విస్తూ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... నగరంలోని ప్రజలకు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# పాలనా పునాదులను గుర్తెరగాలి

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో ప్రొఫెసర్ మెఖేల్ సి. విలియమ్స్





వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: మనల్ని మనం ఎలా సరిపాలించుకోవాలనేది అందరికీ తెలిసుండాలని, పాలనా పునాదులను గుర్తెరగాలని ప్రొఫెసర్ మెఖేల్ సి.విలియమ్స్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సెన్సెస్ (జీఎస్హెచ్ఎస్)లోని పొలిటికల్ సెన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ది జ్యామెట్రీ ఆఫ్ జస్టిస్: యాన్ ఒడస్సీ ఇన్ ఫ్రాక్టల్ పాలిటిక్స్' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.

కొలరాడో (అమెరికా)లోని డెన్వర్కి చెందిన మెఖేల్ రచయిత, వ్యవస్థాపకుడు, న్యాయవాది, పెట్టుబడిదారు, పరోపకారిగా పేరొందారు. పాలన, రాజకీయ నిర్మాణాలపై తన దృక్కోణాలను గీతం విద్యార్థులతో పంచుకున్నారు.

డాక్టర్ విలయమ్స్ ప్రసంగం కేవలం విద్యాపరంగానే కాక, సాంప్రదాయిక వివేకాన్ని సవాలు చేయడం, పాలనా నిర్మాణాల యొక్క క్లిష్టమైన పునః మూల్యాంకాన్ని ప్రేరేపించేలా సాగింది. తద్వారా సంభావ్య ప్రభావం ప్రజాస్వామ్య వ్యవస్థలపై మన అవగాహనను పునర్నిర్మించడమే గాక మరింత న్యాయమైన, సమానమైన, సమతుల్య రాజకీయ సంస్థల వెపు స్పష్టమైన మార్గాలను అందించింది. ఆధునిక, పురాతన అధికారాల విభజనపై డాక్టర్ విలియమ్స్ దృష్టి సారిస్తూ, ఆధునిక కాలంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయపరమైన అధికారాల త్రయాన్ని నొక్కి చెప్పారు. అయితే రాచరికం, కులీనత, ప్రజాస్వామ్యం అనే పాత త్రైపాక్షిక విభజనతో ఆయన విభేదించారు. ప్రజాస్వామ్యం, శాసనం, సమాఖ్య అంశాలకు అనుగుణంగా కార్యనిర్వాహక, శాసన, ప్రజాస్వామ్యం, రాచరికం, న్యాయవ్యవస్థ, కులీనత అంశాలతో కూడిన 'క్యూబిక్' రాజ్యాంగం భావన చుట్టూ ఆయన చర్చ సాగింది. విలియమ్స్ తన ప్రభావవంతమైన పుస్తకం 'అమెరికా ఆన్ ట్రయల్' నుంచి ఒక సంచలనాత్మక దృక్పథాన్ని అందించారు. రాజకీయ సంస్థ కోసం కొత్త సిద్ధాంతిక ఫ్రేమ్వర్కు రూపొందించడమే గాక, అది పాలనా విధానాన్ని విప్లవాత్మకంగా మార్చగలదని ఆయన విశ్వసించారు. కార్యనిర్వాహక, శాసన, న్యాయ, రాచరికం, కులీనత, ప్రజాస్వామ్యం, సమాఖ్య, రాష్ట్ర, స్థానిక అంశాలను పాలనకు ప్రాథమికమైనవని ప్రొఫెసర్ విలియమ్స్ నొక్కి చెప్పారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు లేవనెత్తిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. జీఎస్హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని సత్కరించారు. రాజనీతి శాస్త్ర విభాగం సమన్వయకర్త డాక్టర్ మయాంక్ మిశ్రా అతిథిని స్వాగతించి, విద్యార్థులకు పరిచయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ గుర్రం వందన సమర్పణతో ఈ ఆతిథ్య ఉపన్యాసం ముగిసింది. ఈ చర్చ ఒక ప్రత్యేకమైన, భిన్న దృక్కోణం నుంచి రాజకీయ నిర్మాణాలను ఆలోచింపజేసేదిగా కొనసాగింది.

## ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, మార్చ్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వారి అద్వర్యంలో నేషనల్ MIDWIFERY ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సోమవారం రోజు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతు మినిస్ట్రీ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన 14 నేషనల్ MIDWIFERY ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లలో మన రాష్ట్రానికి 2 వుండటం అది కూడా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ లో ఒకటి, ఫెర్నాండేజ్ కి ఒకటి వుండటం మన తెలంగాణ రాష్ట్రనికి గర్వకరణం అని చెప్పారు.దూర ప్రాంతాలు మరియు గ్రామీణ ప్రాంతాలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సంరక్షణ సవాళ్లలో నిపుణులు మరియు శిక్షణ పొందిన సిబ్బంది కొరతమాత్రమే కాకుండా అధిక సంఖ్యలో సిజేరియన్ ప్రసవాలు కూడా ఉన్నాయి అని పేర్కొన్నారు. 83% ప్రసూతి మరణాలు మరియు నవజాత శిశువుల మరణాలను MIDWIFERY ద్వారా నివారించవచ్చని చేపారు. ఇది మన రాష్ట్రానికే లాభదాయకం కాకుండా ఇతర రాష్ట్రాల వారికి కూడా అందుబాటులో ఉండి దేశ లక్ష్యాలను చేరుకుంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజ నర్సింహ, ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్.చొంగ్తు, మెడికల్ డైరెక్టర్ డా.ఎన్.వాణి, డా.రవీందర్ నాయక్, వైద్య విధాన పరిషత్ డా.జె.అజయ్ కుమార్ మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు శక్తి సామర్థ్యాలు ఎక్కువ

### బ్రహ్మకుమారి జయ శ్రీ



సికింద్రాబాద్, మార్చ్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళలు ఏది అనుకుంటే అది చేయగలిగే శక్తి సామర్థ్యాలు వారికి ఉన్నాయని బ్రహ్మకుమారి జయశ్రీ అన్నారు. అన్ని రంగాల్లో ఆకాశమంత ఎదిగారని కొనియాడారు. చిక్కడపల్లిలోని బ్రహ్మకుమార్స్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పాటలతో మహిళలు ఎంతో సంతోషంగా నిర్వహించుకున్నారు. అనంతరం జయ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఓర్పుగా సహనంగా ఉంటూ లక్ష్మి దేవిగా కుటుంబాన్ని చక్కగా దిద్దుకుంటారని తెలిపారు. అందుకే పూర్వకాలం నుండి దేశంలో ఉన్న నదులకు ఎక్కువగా మహిళల పేర్లు ఉన్నాయని చెప్పారు. మహిళలకు తెలియని పని అంటూ ఎది లేదని, దేశంలో మహిళల తోనే చక్కగా రామ రాజ్యం తయారవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత,రష్మిత ను అభినందించారు.



## బాబాయ్ హొటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 11) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గండిమైసమ్మ - మియాపూర్ ప్రధాన రహదారిలో రాఘవేంద్ర, సురేష్ ల అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబాయ్ హొటల్ ను సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, కేపీ వివేకానంద స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ అల్పాహారం చేయాలంటే మొదటగా గుర్తుకువచ్చే పేరు బాబాయ్ హొటల్ అన్నారు. అంతటి పేరుగాంచిన బాబాయ్ హొటల్ ఫ్రాంచైజీ నేడు బాచుపల్లి లో ప్రారంభించడం భోజన ప్రియులకు ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలి

### మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మన నవీన్ రాజు

సైఫాబాద్, మార్చి 11 ( వాయిస్ టుడే ) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ని అవమానించిన... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ఉత్తమ్, వెంకట్ రెడ్డిలు భేశరతుగా క్షమాపణ చెప్పాలని..మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మన నవీన్ రాజు డిమాండ్ చేశారు. బట్టికి జరిగిన అవమానాన్ని నిరసిస్తూ...మాదిగ రాజ్యాధికార పోరాట సమితి ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై ఉన్న అంబెద్కర్ విగ్రహం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తా రోక నిర్వహించారు. యాదగిరిగుట్టలో జరిగిన పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆయన సతీమణి, మంత్రులు కుర్చీల మీద కూర్చోని... రాజ్యాంగ బద్ధమైన ఉప ముఖ్య మంత్రిని నేల మీద కూర్చోబెట్టడం దారుణమన్నారు. కేవలం బట్టినే కాదు యావత్తు దళితులని అవమానించారని తెలిపారు. తక్షణమే బట్టికి ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు క్షమాపణ చెప్పాలని... లేనిపక్షంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాల,మాదిగలు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ ధర్నా లో తిమ్మన నవీన్ రాజు, కుమార్, ప్రవీణ్ జైరాం రాజు , అరుణ్ కుమార్ , జీ. మహేష్ , ఎస్ మహేష్‌లు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ పరిధిలో మంచి నీటి సరఫరా, సివరేజి సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాముఖ్యత

### తీగుల్ల పద్మారావు గౌడ్

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సికింద్రాబాద్, మార్చ్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ పరిధిలో మంచి నీటి సరఫరా, సివరేజి సమస్యల శాశ్వత పరిష్కారాని కి గాను సితాఫలమండీ మునిసిపల్ డివిజన్ పరిధిలో రూ.47 లక్షల ఖర్చుతో వివిధ అభివృద్ధి పనులను సికింద్రాబాద్ శాసనసభ్యులు తిగుళ్ల పద్మారావు గౌడ్ సోమవారం ప్రారంభించారు. జోషి కాంపౌండ్ లో రూ.35 లక్షల ఖర్చుతో సివరేజి లైన్ నిర్మాణం, రూ.12 లక్షల ఖర్చుతో సితాఫలమండీ రిజర్వాయర్ మరమ్మతు పనులను ప్రారంభిచారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో మంచి నీటి సరఫరా, సివరేజి సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నమని తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు నాటి పరిస్తితులతో పోల్చితే సికింద్రాబాద్ పరిధిలో మంచి నీటి సరఫరా గణనీయంగా మెరుగు పడిందని తెలిపారు. గతంలో 310 కిలోమీటర్ల మేరకు దూరాన్ని కలుపుతూ 38,912 కనెక్షన్ లతో 55 ఎం ఎల్ డీ సామర్ధ్యం లో మాత్రమే నీటి సరఫరా సాగేదని, ప్రస్తుతం 13 రిజర్వాయర్ల తో నీటి సరఫరా సామర్ధ్యం 73 ఎం ఎల్ డీ ల మేరకు పెంచుకున్నామని తెలిపారు. సీతాఫలమండీ రిజర్వాయర్ ను పునర్నిర్మించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి నిపుణుల నుంచి నివేదికను సిద్ధం చేసి పక్షం రోజుల్లో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీ జీ ఎం వై కృష్ణ, కార్పొరేటర్ కుమారి సామల హేమ, మేనేజర్ అన్విత్ కుమార్, ఏ ఈ కౌశిక్, నేతలు తీగుల్ల రామేశ్వర్ గౌడ్, కరాటే రాజు, జోషి కాంపౌండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ సుందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించాలి

## పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు

### జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: మార్చి11 (వాయిస్ టుడే) 10వ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం రాజేందర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను సజావుగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం12.30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 237 పరీక్ష కేంద్రాల్లో 50,946 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచేందుకు 37 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్స్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మొబైల్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశా వర్కర్ ఏఎన్ఎంలను, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదే విధంగా ఫర్నిచర్ , త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా ఉదయం గంట ముందు బస్సులు నడపాలని, పరీక్ష రాసిన తర్వాత ఇండ్లకు చేరుకునేలా బస్సులు నడపాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని అన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు చూడాలని, బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మహిళా కానిస్టేబుల్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి, డిఆర్ఓ సంగీత,జిల్లా విద్యా శాఖ అధికారి సుశీందర్ రావు, పోలీసు అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించిన కార్పొరేటర్ ఆవుల

కూకట్ పల్లి , మార్చి 11(వాయిస్ టుడే) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజునగర్ లోగల ప్రాథమిక పాఠశాల పాత భవనం శిథిలావస్థ లో ఉన్నందున అదేస్థలంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి చొరవతో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వార సరికొత్త హంగులతో రెండంతస్తుల నూతన ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్న నేపథ్యంలో సోమవారం బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సైట్ ఇంజనీర్ వంశీ తో కలిసి జరుగుతున్న భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్,స్వామీ గౌడ్ స్థానికులు చిల్కా సాగర్, ఒద్దెయ్యా, చంద్రయ్య, బాలరాజ్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా పర్యటనను జయప్రదం చేద్దాం

### బిజెపి నేత కేశబోయిన శ్రీధర్



హిమాయత్ నగర్:- మార్చ్ 11 (వాయిస్ టూ డే) తెలంగాణ రాష్ట్రంలో అమిత్ షా పర్యటనతో రాజకీయాలలో కీలక మార్పులు సంభవిస్తాయని ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అన్నారు. ఎల్. బి. స్టేడియంలో జరిగే " బూత్ అధ్యక్షుల సమ్మేళనాన్ని " జయప్రదం చెయ్యాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇంపీరియల్ గార్డెన్ లో జరిగే సోషల్ మీడియా సమావేశాన్ని కూడా దిగ్విజయం చెయ్యాలని కేశబోయిన శ్రీధర్ పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర కార్మికుల శ్రేయస్సే రేవంత్ రెడ్డి ఆశయం

### - సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, బండి రమేష్



కూకట్‌పల్లి , మార్చి 11(వాయిస్ టుడే) రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 21% ఫిట్ మెంట్ అమలు చేయాలని నిర్ణయించడంతో సోమవారం రోజు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లోని అన్ని బస్ డిపోల ఎదుట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా,బి సి వెల్ఫేర్ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కూకట్ పల్లి నియోజకవర్గంలోని , కూకట్ పల్లి బస్సు డిపో వద్ద జరిగిన పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మరియు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పాలాభిషేకం చేసిన అనంతరం నాయకులు మాట్లాడుతు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే జీతభత్యాలు,అన్ని రకాల వసతులు సమకూర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది

కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నేరవేరస్తుందనడానికి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఫిట్ మెంటే ఉదాహరణ సంవత్సరానికి సుమారు 418 కోట్ల రూపాయల అదనపు భారం ఖజానా పై పడుతున్నా వెనుకంజ వేయని గొప్ప మనసున్న ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని 53,071 మంది ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు సత్యం శ్రీరంగం,ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి ,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, పుష్ప రెడ్డి , కొప్పిశెట్టి దినేష్, రేష్మ ,డిపో మేనేజర్ ఎండీ ఇషాక్, ఎండీ అక్బర్, రామిరెడ్డి, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు, మరియు ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్దే ప్రధాన లక్ష్యం

### వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



శేరిలింగంపల్లి : మార్చి 11(వాయిస్ టుడే) ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుంది, చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురిస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, మీతో నడుస్తామని అన్నారు జగదీశ్వర్ గౌడ్ ఆదివారం నిన్నటి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ వసూలు నర్సింహ రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 300 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు స్థానిక నాయకులు పల్లపు సురేందర్, శేఖర్ రెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, విశ్వనాథ, అఫ్జల్, గోపాల్ కృష్ణా, సత్యం నారాయణ, సూర్య, గౌస్, భాస్కర్, రాజు, వెంకటేశ్వర్లు, శ్రీను, సతీష్, స్వామి, నాగరాజు, చంద్రశేఖర్, నర్సింహ, కన్నయ్య, విష్ణు, శబనూర్, పొత్తు రాజు, సతి బాబు, ఏడుకొండలు, బాలాజీ,హరి కృష్ణ, రమణ చారి, చిన్న రావు, దిలీప్ రెడ్డి, రామ చందర్, వీరేశ్, మల్లేష్, రాములు నాయక్, సల్మాన్ ఖాన్, రాము, రాజు, రామకృష్ణ, పండు, గోవింద్, మహేష్, యెల్లస్వామి, అన్వర్, ఆంజనేయులు, గోపి, దస్తగిరి, ఉమర్,హనుమంతు,వెంకటేష్,అబ్దుల్ ఖదీర్ ,శేఖర్, హలీం, రాకేష్, అనిల్, ఘంగాధర్, బోగప్ప, ఆకాష్, కార్తిక్, హుస్సేన్, మల్లికార్జున్, రమేష్, భీమా, సంతోష్, మహమ్మద్, చరణ్, అశోక్, బిమేష్, లింగయ్య,శ్రీను నాయక్, హేమాన్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఈటెల రాజేందర్‌ని కలిసిన ముదిరాజ్ నాయకులు



సికింద్రాబాద్, మార్చి 11 (వాయిస్ టుడే (ప్రతినిధి): సోమవారం రోజు ముదిరాజ్ నాయకులు మోర సుదర్శన్ ముదిరాజ్, చిట్టబోయిన విశ్వనాథ్ ముదిరాజ్ లు బిజెపి నాయకులు ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎల్‌ఓసి ద్వారా ఆర్థిక సహకారం

### సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు



కూకట్పల్లి : మార్చి 11(వాయిస్ టుడే) యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూరు మండలం, పాలడుగు గ్రామానికి చెందిన మేడి ఉషయ్య (70) జీవనోపాధి కోసం కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వచ్చి కూకట్ పల్లి నియోజక వర్గం లోని బాలాజీ నగర్ లో నివసిస్తున్నారు. ఆయనకు రక్తనాళాలు సరిగా పనిచేయక పోవడం వలన వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ను సోమవారం ఆయన కార్యాలయం లో కలిసి వారి తండ్రి పరిస్థితిని వివరించగా అందుకు జివిఆర్ స్పందించి వారిని నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళమని చెప్పి అక్కడ డాక్టర్ తో మాట్లాడి వారికి రక్తనాళాలకు సంబందినన(స్టంట్) ఆపరేషన్ నిమిత్తం ఎల్ ఓ సి ధరకాస్తు చేపించారు. కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ సహకారంతో వారికి రూ.1 60 000 రూపాయలు మంజూరు అయినవి. ఆ లెటర్ ని ఉషయ్య కుమారుడు నర్సింహ జి.వి.ఆర్ కార్యాలయానికి వచ్చి బండి రమేష్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, సంజీవ, మేకల మైకేల్ పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సానికుడిలాగా పని చేయాలి

### పట్నం సునీత మహేందర్ రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి : మార్చి 11(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రతి కార్యకర్త ఒక్క సానికుడిలాగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు పట్నం సునీత రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్ ప్రేమ నగర్ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నాయకులు మహిపల్ యాదవ ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, ఇలియస్ షరీఫ్, సాంబశివరావు, సాజిద్, మునఫ్ ఖాన్, రషీద్, నజీర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## ఆడపడుచులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ

266 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



కూకట్‌పల్లి, మార్చి 11(వాయిస్ టుడే) కూకట్‌పల్లి మండలానికి సంబంధించి 266 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ సోమవారం కూకట్ పల్లి ఎంఆర్ఓ కార్యాలయం నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డ పెళ్ళికి దేశంలో ఎక్కడా ప్రవేశపెట్టనటువంటి పథకాన్ని మానవతా దృక్పథంతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ఇప్పటికే నియోజకవర్గంలో 18 వేల మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసామని తెలిపారు. అదేవిధంగా చెక్కులు అందించే సమయంలో వారికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఆడబిడ్డని గౌరవించి చెక్కులు అందించారు. నేడు ప్రభుత్వ సూచన మేరకు ఎమ్మార్వో కార్యాలయం నందు నిర్వహించాల్సి వచ్చిందని, మంచి పని చేసినప్పుడు ఎవరినైనా అభినందించాల్సిన అవసరం ఉంటుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ. 1లక్ష 116 తో సహా తులం బంగారం కూడా అందిస్తే సంతోషిస్తామని అన్నారు. అలాగే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ తామెప్పుడూ ప్రజల పక్షాన్నే ఉంటామని ప్రజల కోసం మంచి చేసే ఏ ప్రభుత్వాన్ని అయినా సమర్థిస్తామని, సంక్షేమమే ధ్యేయం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబురావు, ఎమ్మార్వో స్వామి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 12 మార్చి, 2024



# డీఎస్సీతో పాటు టెట్ నిర్వహించాలి

## బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్

సికింద్రాబాద్, మార్చ్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నిరుద్యోగులు విద్యార్థులు ఆశతో ఉన్నారని బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని కోరారు. డీఎస్సీ తో పాటు టెట్ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం టెట్ నోటిఫికేషన్ వేయాలని కోరుతూ లకిడికపూల్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ముట్టడి కార్యక్రమానికి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, అనంతయ్య తో కలిసి చంద్రశేఖర్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని, అలానే టెట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.టెట్ నిర్వహించకుండా డీఎస్సీ వేయడం సరికాదన్నారు. గతంలో టెట్ ఎగ్జామ్ నిర్వహిస్తే కనీసం 10% కూడా పాస్ కాలేదని అలాంటప్పుడు డీఎస్సీ ఎలా పెడతారని ప్రశ్నించారు. విద్యార్థుల నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం స్పందించి డీఎస్సీ తో పాటు టెట్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృతి కళాశాల మరియు పాఠశాల 96వవార్షికోత్సవం

కంటోన్మెంట్, మార్చి 11 (వాయిస్ టుడే ప్రతినిధి) తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 96వ వార్షికోత్సవ వేడుకను బోయినపల్లి లోని శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాల మరియు ఎస్ వివివి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు సోమవారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కళాశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ , ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ వ్యక్తులు నండూరి విద్యారణ్య స్వామి అను విందన సంస్థ శాస్త్రవేత్త ఫణేంద్ర, ప్రధానోపాధ్యాయుడు కిషన్, ఏఈఓనందిని, హాజరై జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు సంస్కృతి కళాశాల వైభవాన్ని కొనసాగిన తీరును దశలవారీగా ఎదుగుతున్న కళాశాల ప్రాచర్యాన్ని వక్తలు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాలను పురాతన పద్ధతులను సంస్కృతి భాషా వేదాలు వాటి ప్రాచర్యాన్ని విశిష్టతను ఈ కళాశాల ద్వారా ప్రాముఖ్యతను పెంపొందిస్తూ విద్యార్థులు ఎంతో ఉన్నత దశకు చేరుకున్నారని వారు వివరించారు ఈ కళాశాలలోనే చదువుకొని అక్కడే విద్యను అభ్యసించిన ప్రిన్సిపల్ గా అధికారులు కూడా రావడం విద్యారణ్యం లాంటి వారికే చెల్లిందని అక్కడ ప్రముఖ వక్తలు పేర్కొన్నారు భారత డైనమిక్ లాంటి అనుశాస్త్ర సంస్థల్లో ఫనేంద్ర పనిచేసే రష్యా లాంటి దేశంలో కూడా ఈ కళాశాల నుండి విద్యార్థిగా ఎదిగి ఎంతో కళాశాల విశిష్టతను పెంపొందించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల మరియు పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం


విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అందుబాటులోకి తేవాలి

ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేత

విద్యార్థుల పక్షాన ప్రతిక్షణం మా పోరాటం,

అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేయాలి.

ఎన్ఎస్ యుఐ నియోజకవర్గా అధ్యక్షులు నందకిషోర్



ఇబ్రహీంపట్నం: మార్చి11 (వాయిస్ టుడే) గడిచిన సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో శంకుస్థాపనలకే తప్ప ప్రారంభోత్సవానికి నోచుకోని అనేక ప్రభుత్వ అభివృద్ధి పనులు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పూర్తి చేయకుండా అసంపూర్తిగా ఉండడంతో విద్యార్థుల యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. విద్యార్థుల నూతన భవిష్యత్తుకు బాటలు వేయాలనే సదుదేశంతో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షులు నందకిషోర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినప్పటికీ అసంపూర్తిగా వదిలేయడంతో అభివృద్ధికి నోచుకోలేదు. ఆనాడు శంకుస్థాపన చేసినటువంటి అనేక పనులను, నేడు రాష్ట్రంలో, నియోజకవర్గంలో ప్రజల ప్రభుత్వం ఉన్నందున దృఢ నమ్మకంతో ఉన్నామని, ప్రజల అభీష్టానం మేరకు ప్రజాధనాన్ని వృధా చేయకుండా, అసంపూర్తిగా ఉన్న పనులను అభివృద్ధి పనులను పూర్తి చేసి తీరుతామని మరొక్కసారి గుర్తు చేశారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ భవనంలో, ఇంటర్ మరియు డిగ్రీ ఉభయ కళాశాలలకు ఈ యొక్క భవనం ఇబ్బందిగా ఏర్పడింది. వినోబా నగర్ లో అసంపూర్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని వేగవంతంగా పూర్తిచేసి, రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు, కళాశాలను, సకల సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎన్ఎస్ యుఐ నాయకులు నందకిషోర్ మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేకు, కలక్టరుకు, సంబంధిత అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా, విద్యార్థులను ఎన్నో ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు. ఈనాడు ప్రభుత్వ కళాశాల గురించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన వెంటనే, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తద్వారా వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే పనులను ప్రారంభించవలసిందిగా ఆదేశించడం జరిగింది.

# కమాన్‌పూర్ గ్రామంలో సర్వే నెం 116 ప్రభుత్వ భూములు మాయం

## స్థానిక ప్రజా ప్రతినిధుల చేతివాటం

కరీంనగర్ మార్చ్ 11(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కొత్తపల్లి మండలం స్థానిక కమాన్ పూర్ గ్రామ శివారులో గల 116 సర్వే నెం స్థలాన్ని గత ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే దివంగత ఎమ్ సత్యనారాయణ (%మీ=%) నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చందుకు గాను ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించగా అందులోని మిగులు భూమిని స్థానిక అవసరాల కోసం పార్క్ మరియు వాటర్ ట్యాంక్ కోసం వదిలిన భూమి ని ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అండదండలతో స్థానిక కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ జింక సంపత్, ఉప సర్పంచ్ బోనాల మాదవి మునీందర్ మరియు 10 వ వార్డ్ మెంబెర్ పొన్నం మహిపాల్, 1వ వార్డ్ మెంబెర్ అరిగల సులోచన మల్లేశం, 6 వ వార్డ్ మెంబెర్ తోడేటి శారదా మధు, 7 వ వార్డ్ మెంబెర్ క్యాదాసి సతీష్, 4 వ వార్డ్ మెంబెర్ బోనాల మురళి గ్రామంలోని స్థానిక 10 వ వార్డ్ లో నివాసముంటున్నా జేసిబి యజమాని శంషోద్దీన్ ని ఆర్థిక ఆశా రూపకంగా ప్రోత్సహించి అట్టి స్థలంలో బెస్మిట్ లు నిర్మించి తాత్కాలిక షెడ్లను ఏర్పరచి తప్పుడు దారిలో దొంగ దస్త్రాలు,సృష్టించి ఇంటి నెంబర్లను, విద్యుత్ మీటర్లను సదరు కబ్జాదారులకు అందించి అక్రమంగా ఆ భూ స్థలాన్ని అమ్ముకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఆరోపించారు %ఎశీశ్రీ% ఈ విషయమై సోమవారం రోజున స్థానిక కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి లో అడిషనల్ కలెక్టర్ పిర్యాదు చేసి ప్రభుత్వ భూములపై కన్నేసిన ఎంతటి వారినైనా విడిచిపెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, గోపి, బుర్ర హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





# సల్లంగా చూడు మల్లన్న స్వామి

గాగిరెడ్డిపల్లెలో ఘనంగా శ్రీయాలాల మల్లికార్జున స్వామి జాతర....

పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్న భక్తులు...

ఆకట్టుకున్న మల్లన్న పట్నాలు,ఒగ్గు కథ,ప్రత్యేక బోనాలు..

చిగురుమామిడి (వాయిస్ టుడే): సల్లంగా చూడు మల్లన్న స్వామి అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీయాలల మల్లికార్జున స్వామి జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా ప్రసిద్ధి చెందిన గాగిరెడ్డిపల్లి మల్లికార్జున స్వామికి ఉదయం నుండి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,గొడ్డు గోదా సల్లంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఆలయం ముందు స్వామి వారి కళ్యాణం,మల్లన్న పట్నాలు, ఒగ్గు కళాకారుల ఆట,పాట మాట, స్వామివారికి ప్రత్యేక బోనాలు అందరినీ ఆకట్టుకకొని ఆలోచింపజేశాయి. మల్లికార్జున స్వామి జాతరకు ఆలయాన్ని విద్యుత్ బల్బులు, పూలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు చేన్నవేని అనిల్, ఉపాధ్యక్షులు ముక్కెర కుమారస్వామి, కార్యదర్శి ముక్కెర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, మాజీఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, దొంతరవేణి రవీందర్, చెన్నవేని సతీష్, అశోక్, దొంతరవేణి విజయ్, ముక్కెర మల్లేశం, సుధాకర్, ముక్కెర మోహన్ యాదవ్, రాజు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్, దొంతరవేణి వెంకన్న, నరాల రాజయ్య, కలవల సంపత్ రెడ్డి, సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, చేన్నవేణి మల్లయ్య, చేన్నవేని బాలయ్య, చేన్నవేని శ్రీనివాస్, నక్క ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

గాగిరెడ్డిపల్లె, రామంచ గ్రామాల్లో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ వినీత రెడ్డి

మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

చిగురుమామిడి (వాయిస్ టుడే): గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని,ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె రామంచ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాగిరెడ్డిపల్లి గ్రామానికి 10లక్షల రూపాయలు, రామంచ గ్రామానికి 16లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. తమ గ్రామాలకు నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈ రవి ప్రసాద్, ప్రత్యేక అధికారులు డిప్యూటీ తాసిల్దార్ పార్థసారథి, ఖాజా మొయినుద్దీన్, ఎంపీటీసీ సభ్యుడు ఏలేటి రవీందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు సూర్య, సుమన్, మాజీఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి, నరాల రాజయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం, మాజీఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి, నాయకులు కాత తిరుపతి, వెల్దండి వేణు, మంద ఎల్లయ్య, కూతురు మల్లారెడ్డి, బొమ్మగాని పరశురాములు, సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, దొబ్బల బాబు, మూల శ్రీనివాస్, గుంటి ఎల్లయ్య, బొమ్మగాని రాజు, కొంకట రాములు, ఐలయ్య, సదానందం, స్వామి, శ్రీధర్, మానేటి జయపాల్ రెడ్డి, వంటకాల రంజిత్ రెడ్డి, తిరుపతి, బాపురెడ్డి, కొంకట రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ ఏ ఆర్ కానిస్టేబుల్ మృతి

అవయవ దానం చేసిన కుటుంబ సభ్యులు

విలసాగర్ గ్రామంలో విషాదం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 11: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ గంగాధర అంజయ్య (50) ఈ నెల 2 న శనివారం ఉదయం డ్యూటీ నిమిత్తం సిరిసిల్ల వెళు తుండగా సంక పల్లి వద్ద తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. తలకు తీవ్రమైన గాయం కారణంగా. తన కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని అపోలో హాస్పిటల్ కు తరలించగా వారు ఇతనికి వైద్యం చేయడం మా వల్ల కాదని చేతులెత్తేశారు.అక్కడి నుండి హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి తరలించారు. పది రోజులు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. బ్రెయిన్ డెడ్ కావడంతో , తన కుటుంబ సభ్యులు కానిస్టేబుల్ యొక్క అవయవాలు దానం చేశారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ప్రియాంక 25 సంవత్సరాలు, ప్రహర్ష 23 సంవత్సరాలు . వృద్ధులైన తల్లిదండ్రి ఉన్నారు.కానిస్టేబుల్ మృతి తో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన కేంద్ర సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలు



కరీంనగర్ మార్చ్ 11(వాయిస్ టుడే)రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో సోమవారంనాడు వన్ టౌన్ పోలీసు స్టేషన్ ల పరిధిలో, గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ కరీంనగర్ బైపాస్ వద్ద ప్రారంభమై కోతిరాంపూర్, మైసూర్ బేకరీ, గణేష్ నగర్, అంబేద్కర్ స్టేడియం మీదుగా భగత్ నగర్, పెద్దమ్మతల్లి గుడి వద్ద ముగిసింది. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు మరియు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సీ.ఐ.ఎస్.ఎఫ్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ , కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, ఇన్స్పెక్టర్ లు సరిలాల్ (వన్ టౌన్) రమేష్ (టూ టౌన్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వసక్తి మహిళా గ్రూప్ నూతన కమిటీ..!



పెద్దపల్లి జిల్లా, మార్చి .11 (వాయిస్ టుడే) గోదావరిఖని: 42వ డివిజన్ లో నవదుర్గ సమైక్య నూతన కమిటీ ఎన్నిక. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్. ఈరోజు స్థానిక మేదరి బస్తి మన్మయ సంఘం భవనంలో 42వ డివిజన్ పరిధిలోని స్వసక్తి మహిళా గ్రూప్ సంఘాల లో భాగంగా నవదుర్గ సమైక్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సమైక్య నూతన కమిటీని ఎన్నుకోబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ హాజరై సమైక్య సభ్యులు మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ నేతృత్వంలో అదేవిధంగా 6 గ్యారంటీల పథకాల అమలులో భాగంగా ఇప్పటికీ అమలు అయినా నాలుగు గ్యారంటీలను అర్హులైన వారందరికీ అందేలా సమైక్య సభ్యులు ముందుండి పనిచేయాలని డివిజన్ లో అర్హులైన వారందరికీ పథకాలను అందే విధంగా ముందుండి పనిచేస్తానని ఎమ్మెల్యే సహకారంతో మేయర్ సహకారంతో ప్రతి ఒక్కరికి పథకాలు ఇంటింటికి అందే విధంగా అందుబాటులో ఉండి పని చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పి కొక్కుల పద్మ, కుంట కుమార్, అధ్యక్షురాలు చిప్ప రాజేశ్వరి ,అనూష ,కుంట పద్మ, మీనాక్షి, వాసవి, అంజలి, శైలజ, శ్రీలత, తిరుమల , మల్లేశ్వరి, పద్మ ,హారిక, రాజమణి ,స్రవంతి, అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు డివిజన్ యూత్ అధ్యక్షులు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రమోదీపై విమర్శ మానుకోండి



పెద్దపల్లి జిల్లా: మార్చి. 11 (వాయిస్ టుడే) గోదావరిఖని: బీజేపీ ఆధ్వర్యంలో మోదీ క పరివార్ కార్యక్రమం ఈరోజు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని 46 డివిజన్ కాకతీయ నగర్ లో నిర్వహించడం జరిగింది భారత ప్రధాని నరేంద్రమోదీ పై ప్రతిపక్ష నాయకులు మోదీకి కుటుంబం లేదని చిల్లర మాటలు మాట్లాడటం మానుకోవాలని దేశ ప్రజలందరూ మోది కుటుంబమేనని దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు మోదీ వెంటే ఉన్నారని బీజేపీ నాయకులు మరియు ప్రజలు తెలిపారు బీజేపీ అడ్డగుంటపల్లి జోన్ మండల అధ్యక్షులు అరిగెల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక,నాయకులు కొమ్మ శ్రీనివాస్, బీజేపీ జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్ , రామగుండం జోన్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్,నాయకులు వడ్డేపల్లి సదానందం తోపాటు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

## సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా



రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 11 వాయిస్ టుడే : గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని , కనీస వేతనం అమలు చేయాలని , మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని , ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సిరిసిల్ల లోని ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం ఆఫీస్ ఇన్చార్జి ఘనరాజ్ కి వినతి పత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ జిల్లాలోని పంచాయితీలలో పనిచేస్తున్న ఉద్యోగ , కార్మికులకు ఒక్కో గ్రామపంచాయతీలో దాదాపు 4 నెలల నుండి 10 నెలల వరకు కూడా జీతాలు బకాయి ఉన్నాయని కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసలే చాలీచాలని జీతాలతో బతుకుతున్న కార్మికులకు ప్రతినెల జీతాలు ఇవ్వకుండా కార్మికులను ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన పంచాయతీ కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదని మండిపడ్డారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ జీతాలు చెల్లించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత పిఎఫ్,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు అరికట్టాలని వారాంతపు సెలవులు పండుగ సెలవులు అర్జీత సెలవులు ఇవ్వాలని, తదితర డిమాండ్లు పరిష్కరించేంతవరకు కార్మికులు దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తారని, మార్చి 21న చలో హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నాల్దాస్ గణేష్ , లింగంపల్లి కృష్ణవేణి , బుర్ర శ్రీనివాస్ , వర్కోలు మల్లయ్య , శ్రీనివాస్ , నరసయ్య , అంజయ్య , బిక్షపతి , రవీందర్ , నరసయ్య , సురేష్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కార్మికులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజల చిరకాల వాంఛ నెరవేర నుంది

వాయిస్ టుడే – జమ్మికుంట: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రైల్వే మంత్రి అశ్విని దత్ మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కృషి మేరకు మనం కాజీపేట గాని రామగుండం గాని వెళ్లే పని లేకుండా నేరుగా జమ్మికుంట లోనే ప్రతిరోజు ఉదయం 11:30 నిమిషాల నుండి ట్రైన్ నెంబరు 12791అప్ 12792 డౌన్ . ద్వారా వారణాసికి వెళ్లవచ్చు, తిరిగి ప్రతిరోజు సాయంత్రం 5:30 కి సికింద్రాబాద్ కి వెళ్ళవచ్చు కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించి రిజర్వేషన్ గాని, జనరల్ టికెట్స్ గాని కొనుగోలు చేసి ప్రయాణించవలసిందిగా కోరారు బి జే పీ సీనియర్ నాయకుడు ఆకుల రాజేందర్.



## అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుని పాడె మోసిన మాజీ సర్పంచ్

### – దగ్గరుండి అంత్యక్రియలు

రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 11 వాయిసు టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం నరయ్య (80 ) అనారోగ్యంతో చనిపోయిన ఘటన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జరిగింది. అయితే సోమవారం జరిగిన అంత్యక్రియలలో ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి పాల్గొని తుది వీడ్కోలు పలికారు అంతిమయాత్ర ప్రారంభం కావడం, నేవూరి వెంకట్ రెడ్డి, తదితర నాయకులు పాడె మోయడం చూసిన గ్రామస్తులు, ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. అత్యంత సన్నిహితుడైన గడ్డం నర్సయ్య మరణవార్త తెలుసుకుని హైదరాబాద్ నుంచి వచ్చిన వెంకట్ రెడ్డి అన్నీ దగ్గరుండి కుటుంబ సభ్యులను అతని దత్త పుత్రుడైన గడ్డం జితేందర్ కు అండగా నిలిచారు. డెడ్ బాడీని కరీంనగర్ ఆసుపత్రి నుంచి ఎల్లారెడ్డిపేట తరలించడం, అంతిమ యాత్ర నిర్వహించడం వరకు దగ్గరుండి పర్యవేక్షించి సానుభూతి వ్యక్తం చేశారు. అత్యంత సన్నిహితుడైన నర్సయ్య ను కోల్పోయినానని వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నర్సయ్య మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆగయ్య, మాజీ ఎంపీటీసీ ఓగ్గు బాలరాజు యాదవ్, మాజీ వార్డు సభ్యులు పందిర్ల శ్రీనివాస్ గౌడ్ లు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.



## కుల సంఘాల భవనాలకు ప్రొసీడింగ్స్ కాపీలు అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రుద్రంగి, మార్చి11, వాయిస్ టుడే ప్రతినిధి రాష్ట్రంలోని కుల సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి అన్నారు. రుద్రంగి మండలకేంద్రంలోని తూర్పువాడ, రజక సంఘానికి రూ.3 లక్షల నిధులు, ముదిరాజ్ సంఘానికి రూ.4 లక్షల నిధులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేయడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ కాపీలను కుల సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... కుల సంఘ భవనాల నిర్మాణాల కోసం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభివృద్ధి చేస్తారని అన్నారు. అనంతరం కుల సంఘల అధ్యక్షులు మాట్లాడుతూ... తమ సంఘ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,తర్రె మనోహర్,ఎర్రం గంగనర్సయ్య, పల్లి గంగధర్,చెలుకల తిరుపతి,గంధం మనోజ్, సుర యాదయ్య,మడిశెట్టి అభిలాష్,గుగ్గిళ్ల వెంకటేష్,ధర్నా మల్లేశం,దువ్వక గంగధర్,బత్తిని హర్ష వర్ధన్,తర్రె లింగం,గడ్డం శ్రీనివాస్,ఎర్రం అరవింద్, పుదారి మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్లో ఎన్నికల పట్ల అత్మవిశ్వాసం కలిగేలా జిల్లా పోలీస్, కేంద్ర సాయుధ బలగాలచే సిరిసిల్ల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్

### – సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 11 వాయిసు టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం,భరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతుసిరిసిల్ల పట్టణంలో సోమవారం రోజున నిర్వహించడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ తెలిపారు.ఈ ఫ్లాగ్ మార్చ్ సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ, అంబేద్కర్ చౌక్, పాత బస్టాండ్, కొత్తచెరువు, పెద్దబజార్, వెంకటేశ్వర టెంపుల్ ,గాంధీ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండ,ప్రజల్లో ఎన్నికల పట్ల భద్రత, బరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.సిరిసిల్ల పట్టణంలో సమస్యత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో టౌన్ సి.ఐ రఘుపతి, సాయుధ బలగాల సిబ్బంది, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.



## పోషణ్ పక్వాడా పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ మార్చ్ 11(వాయిస్ టుడే)మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న పోషణ్ వారోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన పోషణ్ పక్వాడా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

## బోరు మోటారు, స్మశాన వాటిక కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ చేసిన నాయకులు

### – ఎస్ డి ఎఫ్ కింద 5 లక్షలు మంజూరు.



రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 11 వాయిసు టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద వివిధ అభివృద్ధి పనులకు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మంజూరు చేయించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ పనులకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించిన కేకే మహేందర్ రెడ్డి కి పద్మశాలి సేవా సంఘం కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పద్మశాలి స్మశాన వాటిక లో కరెంటు మోటార్ బోరు బావి కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎంపీపీ పిల్లి రేణుక కిషన్,జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు కలిసి సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరైన 48 లక్షలతో చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిపేట గ్రామ శాఖ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి, పందిర్ల శ్రీ నివాస్ గౌడ్, గుర్రపు రాములు,గంట బుచ్చాగౌడ్ , గంట ఆంజనేయులు , రఫీక్, బందారి బాల్ రెడ్డి, మెగి నర్సయ్య , మల్లేశం యాదవ్,రాజ్ కుమార్ , మిరియాల్ కర్ చందు, కనకరాజు, రమేష్,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు రాపెల్లి దేవాంతం, ప్రతినిధులు రాపెల్లి అంబదాస్ , సుంకి భాస్కర్ , వనం రమేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి

**నిరుపేదల వివాహానికి సుమారు 1000కి పైగా పుస్తే మట్టెల పంపిణీ**

**ఎల్లారెడ్డిపేట అభివృద్ధి కోసం ప్రజలు నమ్మి గెలిపించారు.. నమ్మకాన్ని వమ్ము చేసిన కేటీఆర్**

**10 సంవత్సరాలు విశ్వాసంతో పని చేసిన..!**

**కేటీఆర్ అభివృద్ధి కోసం చిల్లిగవ్వ ఇవ్వలేదన్నారు**



రాజన్న సిరిసిల్ల, మార్చి11, వాయిస్ టుడే ప్రతినిధి: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కి క్రియాశీలక సభ్యత్వానికి మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి రాజీనామా సమర్పించారు. ఈ యొక్క రాజీనామా పత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు సోమవారం పంపినట్లు నేవూరి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నేవూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ లో క్రియాశీలక రాజకీయాల్లో గత పది సంవత్సరాలుగా ఆకింత భావంతో పని చేస్తున్నామన్నారు,సిరిసిల్ల శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై విశ్వాసం తో నమ్మకంతో ఇన్ని రోజులు బిఆర్ఎస్ పార్టీ అబివృద్ధి కోసం పని చేశామన్నారు తాను రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అందరికీ సుపరిచితున్ని అయిన నాకు సరైన గుర్తింపు ఇవ్వలేదన్నారు,వ్యక్తిగతంగా చిల్లి గవ్వ పని కూడా కెటిఆర్ తమకు చేయలేదని దీంతో బిఆర్ఎస్ పార్టీ కీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని నేవూరి వెంకట్ రెడ్డి, తెలిపారు,తన శ్రేయాబిలాషులతో భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజాసేవచేయడం కోసం ఏ పార్టీలో చేరాలనేది త్వరలోనే ప్రకటిస్తామన్నారు.



## కేసిఆర్ కధన్ భేరికి.... కదలి రండి..!

### వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, మార్చి11, వాయిస్ టు డే ప్రతినిధి: ఈ నెల12న కరీంనగర్లో నిర్వహించే కథన బేరికి వేల సంఖ్యలో కదలి రావాలని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం వేములవాడలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కెసిఆర్ బహిరంగ సభ కరీంనగర్లోని ఎస్ ఆర్ ఆర్ మైదానంలో సాయంత్రం నాలుగు గంటలకు ఉన్నందున. నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కదలి రావాలని పిలుపునిచ్చామన్నారు. పార్లమెంట్ ఎన్నిక తెలంగాణ బలం.. బలగం చూపే సమయం ఆసన్నమైందని... ఢిల్లీలో తమ గలం వినిపించాలంటే... పార్లమెంటు అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కరీంనగర్ బహిరంగ సభకు ప్రతి మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంటు ఎన్నికల వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ కరీంనగర్ మేయర్ రవీందర్ సింగ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవ రెడ్డి, బండ నర్సయ్య, రామతీర్థపు రాజు, గడ్డం హనుమాన్లు, మండలాల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మల్యాల దేవయ్య, గోసుకుల రవి, ఎంపీపీలు బూర బాబు, చంద్రయ్య గౌడ్, జడ్పిటిసిలు ఏస తిరుపతి, మ్యకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరన్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కౌన్సిలర్లు విజయ్, గోలి మహేష్, జోగిని శంకర్, గ్రామశాఖ అధ్యక్షులు కమలాకర్, నాయకులు మహేష్, అర్ సి రావు, నరాల దేవేందర్, కమలాకర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సుంకపాక రాజు, అరుణ్ , సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో మాజీ కౌన్సిలర్ చేరిక...!



పెద్దపల్లి జిల్లా: మార్చి.11 (వాయిస్ టుడే) గోదావరిఖని: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాల్వ లింగస్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చేతుల మీదుగా మాజీ కౌన్సిలర్ ఆరే దేవకర్ణ కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీ అధ్యక్షుడు గుండేటి రాజేష్, SC సెల్ అధ్యక్షుడు యుగంధర్,41వ డివిజన్ అధ్యక్షుడు ఫజల్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ,కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ దామూక,రాజిరెడ్డి పవన్,ఉమారాణి,ఖమర్,అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండి



రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 11 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎల్లారెడ్దిపేట, బోప్పాపుర్, కోరుట్లపేట,నారాయణపూర్ , సర్వాయిపల్లె ఐదు గ్రామాల రైతులు పండించిన వరి పంటలు పొట్ట దశకు చేరుకున్నాయని, వరి పంటలు పూర్తిస్థాయిలో పండాలి అంటే ప్రస్తుతం సింగ సముద్రంలో ఉన్న 15 ఫీట్ల నీళ్ళు సరిపోవని మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ నుండి ఎగువ మానేర్ లోకి అక్కడి నుండి సింగ సముద్రం లోకి నీటిని విడుదల చేస్తే పంటలు పండుతాయని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి లో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమి కి సింగ సముద్రం కనెక్టింగ్ కాలువల చైర్మన్ ఒగ్గు బాలరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు.ఒగ్గు బాలరాజు యాదవ్ అందజేసిన వినతి పత్రం స్వీకరించిన అదనపు జిల్లా కలెక్టర్ గౌతమి ఇట్టి సమస్యను పరిష్కరించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 12 మార్చి, 2024



## ప్రజా దర్బార్, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టండి

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం

కరీంనగర్ మార్చ్ 11(వాయిస్ టుడే)వివిధ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ తోపాటు ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా దర్బార్, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టవద్దని చెప్పారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై బుధవారం నుంచి సమీక్ష జరుపుతానని వెల్లడించారు. వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, తదితర అన్ని అంశాలతో ఆయా మండలాల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజు 20 దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష చేస్తానని తెలిపారు. ప్రతి ఫిర్యాదు పై పూర్తి వివరాలు తెలుసుకొని పేదలకు అండగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ అంశంలో నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని సూచించారు. ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 330 దరఖాస్తులు వచ్చాయి. ప్రత్యేక దృష్టిసారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



## రంజాన్ పండుగకు సౌకర్యాలు కల్పించాలి

### పీస్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 11వాయిస్ టుడే ప్రతినిధి :రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా లోని అన్ని మసీదులు, ఈద్గాల వద్ద సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులు, మసీద్, ఈద్గా కమిటీలు, ముస్లిం నాయకులతో సోమవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మసీదులు, ఈద్గాల వద్ద నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. నమాజ్ చేసే సమయంలో విద్యుత్ సరఫరా లో కోతలు ఉండకూడదని సూచించారు.ఖబ్రస్థాన్ల వద్ద మొరం పాటించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని వివరించారు. పట్టణాల్లో మున్సిపల్, గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పోలీసులకు సూచించారు. పలువురు ముస్లిం నాయకులు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకురాగా, పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ముస్లింలు అందరూ రంజాన్ పండుగను శాంతి యుతంగా, సుఖ శాంతులతో చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ మైనార్టీ అండ్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధాబాయ్, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, డీసీఎస్ఓ జితేందర్ రెడ్డి, ఓఎస్డీ సురేమియా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను జమ్మికుంట పోలీసులు పట్టుకున్న



వాయిస్ టుడే – జమ్మికుంట: జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామం నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం జమ్మికుంట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ సమీపంలోని రైల్వే స్టేషన్ వద్ద పెట్టి వస్తున్న బ్లూ కోల్ట్ సిబ్బంది విధులను ఆటంకపరిచి ఇసుక ట్రాక్టర్లను విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తులు తీసుకువెళ్లారని జమ్మికుంట పట్టణ సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వరగంటి రవి మాట్లాడుతూ, విలాసాగర్ మానేరు పరివాహక ప్రాంతం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని పోలీస్ స్టేషన్ కు అందిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది బ్లూ కోల్ట్ సిబ్బంది పట్టణంలోని కాకతీయ బిల్డింగ్ పరిసర ప్రాంతాల్లో ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్ దగ్గర పార్కింగ్ చేస్తున్న సమయంలో పోలీస్ సిబ్బంది విధులను ఆటంకపరుస్తూ ఇసుక ట్రాక్టర్లను విలాసాగర్ ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు తీసుకువెళ్లినట్లు సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. విధినిర్వహణలో ఉన్న పోలీసు విధులను ఆటంకం కల్పిస్తూ ఇసుక ట్రాక్టర్ తీసుకువెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిపి ఆదేశాల మేరకు పీడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని వారు తెలిపారు. ఇసుక ట్రాక్టర్లను తీసుకెళ్లిన వారి గురించి ఎంక్వయిరీ చేస్తున్నామని తీసుకు వెళ్లినవారు పరారీలో ఉన్నట్లు పోలీసులు వారికోసం వెతుకుతున్నారని త్వరలోనే వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని సీఐ వరగంటి రవి. తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



తొర్రూర్, మార్చి 12, వాయిస్ టుడే : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం నీటిపారుదల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు వేసుకున్న యాసింగి వరి పంటకు సాగునీరు అందించి ఆదుకోవాలని వినతి పత్రాన్ని అందించారు. అనంతరం అందుకు వారు సానుకూలంగా స్పందించి వెంటనే నీటిపారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులను ఆదేశించారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కొంతమంది కావాలనే వారి రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఒకటి రెండు రోజుల్లో దేవాదుల కాలువకు, పాలకుర్తి దేవరుప్పల మండలాల రైతులు పండించే పంట పొలాలకు సాగునీరు అందిస్తామని, మంత్రిని కలిసిన విషయం తెలిసినా కూడా వారి స్వలాభం కోసం రైతులను మభ్య పెడుతున్నారని, రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఎవరు కూడా ఆందోళన చందవలసిన అవసరం లేదని, ఆరు నూరైనా రైతులకు సాగునీరు అందించి తీరుతామని, వారి పంటలను కాపాడుతామని తెలిపారు.

# ముస్తాబాద్‌లో సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 11 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను కార్మిక సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర గత ప్రభుత్వం చేసింది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ కార్మికులను అక్కున చేర్చుకొని వారికి 21% ఫిట్ మెంట్ పెంచింది అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించింది.పథకం ప్రారంభించినప్పటి నుంచి 28 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారు.దీనికి ఆర్టిసి ఉద్యోగులు ఎంతో సహకరించారు.అందుకే వారికి సకాలంలో జీతాలు చెల్లిస్తూ వారి జీతభత్యాలు పెంచే కార్యక్రమం చేపట్టి వారికి అండగా నిలుస్తుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుంది అన్నారు.దాని నిదర్శనమే ఇప్పటివరకు ఇచ్చిన గ్యారంటీలు అన్నారు. ఉచిత విద్యుత్ పైన కూడా ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజల్ని అయోమయానికి గురిచేస్తున్నాయని ప్రజలారా వారి మాటలు నమ్మవద్దు. జీరో కరెంటు బిల్లు రానివారు స్థానికంగా ఉన్న ఎంపీడీవో ఆఫీస్ లో ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ తీసుకెళ్లి ఇవ్వాలన్నారు. ఏదైనా సాంకేతికపరమైన సమస్యలు ఉంటేనే జీరో బిల్లు రావడం లేదు ఆ సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు.దీనిపై ఎలాంటి అపోహలు వద్దు అన్నారు.అలాగే ఈరోజు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా కాళీ జాగా ఉన్నవారికి ఐదు లక్షల సహాయం చేసేందుకు ఈరోజు నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తు పేదింటి కలను నెరవేర్చే కార్యక్రమం తీసుకునీ బడుగు బలహీన వర్గాల బతుకుల్లో వెలుగు నింపే కార్యక్రమం చేస్తుందన్నారు. ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొండం రాజిరెడ్డి,మిర్యాల్కార్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు సారగొండ రామ్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి,ఎస్సీ సెల్ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, శ్రీల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఎదునూరి భానుచందర్,మద్దికుంట మొర్రయిపల్లె, చికోడ్, కొండాపూర్,గూడెం,పోతుగల్ గన్నేవారిపల్లె, సేవాలాల్ తండా, తేర్లుమద్ది,బదనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు కుడుదల కొండయ్య, కుమార్, కొప్పు రమేష్,గాంత రాజు, సడిమేల బాలయ్య, ఆనమేని రాజు, మల్లేష్,మున్నా నాయక్, శ్రీకాంత్, రాయం రంజిత్ ,మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, సీనియర్ నాయకులు దీటి నర్సింలు, వేముల సత్యంగౌడ్, దీకొండ దశరథం, డాకూరి మహేందర్,చిట్నేని ఆంజన్ రావు, కలగొండ కిషన్ రావు, కనమెని శ్రీనివాస్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, తుపాకుల శ్రీనివాస్,శీలం రాజనర్సు, తోట ధర్మేందర్, యాగండ్ల మల్లేశం, బాలసాని శ్రీనివాస్ గౌడ్,సద్ది మధు, సూదన్ రెడ్డి ,పోతారం నవీన్ గౌడ్,కొట్టూరి నవీన్ సాయి, కొండయ్య,ముక్క నరసయ్య, మాదూరి కిషన్, ఓదెల శ్రీనివాస్,శంకర్,బొప్పా తిరుపతి,బొప్ప విష్ణు, చందు, బొప్ప రమణ పాల్గొన్నారు.

## రైతులు పురుగుమందుల వాడకంపై అవగాహన మరియు ర్యాలీ




సైదాపూర్:మార్చి 11 (వాయిస్ టుడే) సైదాపూర్ మండలం లోని ఎక్లస్పూర్,ఆరెపల్లి, గర్రెపల్లి గ్రామాల్లో గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులతో ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పి. పి. ఈ )ధరించాలని, ప్రమాదవ శాత్తు మందు ద్రావణం మన శరీరం పై పడినట్లయితే ఈ మందు మన శరీరంలోకి ప్రవేశించే ఆస్కారం ఉంది. ఈ మందు జననేంద్రియాల నుండి 100% శరీరంలోకి వెళ్లే ఆస్కారం ఉంది. దీని వల్ల మనుషులకు రకరకాల జబ్బులు,చర్మ రోగాలు, క్యాన్సర్లు వచ్చే అవకాశ ఉంటుందని. అందుచేత రక్షణ దుస్తులు అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్,శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని,అలాగే ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో మరియు ఇతర మందులు వాడరారని, పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, మార్కెట్లో కాంబినేషన్ రూపంలో కాంబినేషన్ పెస్టిసైడ్స్ దొరకడం జరుగుతుంది. ఈ కాంబినేషన్ పెస్టిసైడ్స్ వాడాలని రైతులు %ూూ%–138 ప్రకారం బాల కార్మికులతో ఎలాంటి పనులు చేయించరాదు.లి18 సంవత్సరాలు నిండిన వారే ప్రమాదకరమైన పనులు చేయాలని, రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,రైతులు తమ పంట యొక్క వివరాలను పెట్టుబడి కార్డులో రాసి భద్రపరుచుకోవాలి అని, పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు రమేష్,సాయి కిరణ్, తిరుపతి, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్, సోనీ, మమత ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## వరంగల్ పార్లమెంటు సీటు నాకే కేటాయించాలి

### బొడ్డు సునీత వరంగల్ ఎంపీ ఆస్పరెంట్



హన్మకొండ, మార్చి 11 (వాయిస్ టుడే ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న ఎంపీ అనంద్ కుమార్ సతీమణి విద్యావంతురాలు బొడ్డు సునీత వరంగల్ పార్లమెంట్ సీటు కు తన అభ్యర్థిత్వనికి అప్లై చేసుకున్నారు,నేడు మహిళలకు 35% రిజర్వేషన్ ఉన్నందున మహిళ కోట కింద తనకు టికెట్ కేటాహించాలి అని ఏఐసీసీ టీపీసీసీ పెద్దలను కోరడం జరుగుతుందనీ కావున సోమవారం నాడు తన అభ్యర్థిత్వాన్ని అధిష్టానం పునః పరిశీలించాలి అని హనుమకొండ లోని సెయింట్ పాల్స్ స్కూల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఆస్పిరెంట్ బొడ్డు సునీత –అనంద్ కుమార్ మాట్లాడుతూ తమ కుటుంబం మూడు తరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తూ,ఏనాడూ కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి పదవి ఆశించకుండా పనిచేస్తున్నారని, తన విద్యాబ్యాసం హైదరాబాద్ లో ఫాషన్ డిజైనర్, బి.ఈ.డి, బి ఎస్ సి పూర్తి చేశానని , తను చదువుకున్న రోజుల్లో రాజకీయాలు అంటే నాకు చాలా ఇష్టం ఉండేది,కానీ అప్పుడు ఉన్న పరిస్థితుల వల్ల విద్యపై ద్రుష్టి సరించానని ,నేను చదువుకున్న రోజుల్లో ఇందిరమ్మా రాంజ్యాన్ని కళ్లారా చూసాను,అలాగే సోనియా గాంధీ , ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ మన రాష్ట్ర ముఖ్య మంత్రి నీ ఒక ఇన్సపరేషన్ గా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చాననీ, ఇటీవల ట్రై సిటీస్ క్రిస్టియన్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్ లో బొడ్డు సునీత కీ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలనీ అని పాస్టర్స్ డిమాండ్ చేసారనీ,అలాగే మాదిగ సంఘం నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల బిక్షపతి కూడా డిమాండ్ చేసారనీ గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీకి వీరవిదేరాలుగా పని చేసుకుంటూ వస్తున్నాను, అలాంటి మాకు సెయింట్ పాల్ హైస్కూల్ ప్రిన్సిపల్ గా ఏడు నియోజకవర్గాలలో ఉన్న పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు మాకు సుపరిచితులు అలాగే వరంగల్ పార్లమెంట్లో ఉన్న ప్రతి యొక్క నియోజకవర్గం పరిది లోని ప్రతి ఒక్కరికితో తమకు సత్సంబంధాలున్నాయి కావున అధిష్టానం పున పరిశీలించి వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

## కుష్టు వ్యాది పై ఇంటింటా సర్వే



తొర్రూర్ మార్చి 11, వాయిస్ టుడే : సోమవారం నుండి 14 రోజుల సర్వే 24 మార్చి వరకు తొర్రూరు డివిజన్ పరిధిలో సుమారు 77394 కుటుంబాలు ఉండగా సర్వే కొరకై 270 బృందాలు,25 మంది సూపర్వైజర్ లను ఏర్పాటు చేశారు, డివిజన్ పరిధిలో మొత్తం 40 మంది వ్యాదిగ్రస్తులు మందులు వాడుతున్నారు.వ్యాధి లక్షణాలు మైకో బాక్టీరియం లెప్రీ సూక్ష్మ క్రిమి ద్వారా సంక్ర మిస్తూ%శీ%దని శరీరంపై గోదుమ రంగు, ఎరుపు, రాగి వర్ణం ,కలిగిన మొద్దు బారిన స్పర్శ లేని మచ్చలు రావడం జరుగుతుందని, ఒకరి నుండి ఇంకొకరికి గాలి ద్వారా %ళి%తుంపుర్లు%రి% వ్యాప్తి జరుగుతుందని ప్రాథమిక దశలో గుర్తించి సకాలంలో మందులు వాడితే నూరు శాతం నివారించేందుకు అవకాశం ఉంటుంది ,వ్యాధి సోకిన 3 నుండి 8 సంవత్సరాల తరువాత లక్షణాలు కనిపిస్తాయి, చికిత్స అందకపోవడంతో ఆంగవైకల్యం కూడ ఏర్పడుతుంది ప్రభుత్వం దీనిని ఉచితంగా 12 నెలలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందచేయటం జరుగుతుందని డివిజన్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తెలిపారు.



## మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### జిపి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య

తొర్రూరు మార్చి 11 వాయిస్ టుడే : గ్రామపంచాయతీ కార్మిక హక్కులను హరించే మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి.. పంచాయిత కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘం (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు: డివిజన్ కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మామిడాల యశస్విని రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత ఐదు నెలల నుండి వేతనాలు అందక గ్రామపంచాయతీ ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానంతో ఉద్యోగ భద్రత కోల్పోయారని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 9,500 వేతన చట్టం అందరికీ అందడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఐదు నుండి ఏడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి.. అర్హత కలిగిన కారోబార్ బిల్ కలెక్టర్ లకు పంచాయతీ సహాయ కార్యదర్శిలు గా నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం 15,500 చెల్లించాలని... ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 5 లక్షల ఇన్సూరెన్స్ అమలు కోసం విధివిధానాలను ఖరారు చేయాలని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేసి ఆదివారం మరియు పండుగ సెలవులను కూడా పంచాయతీ కార్మికులందరికీ వర్తింపజేయాలని.. కార్మికులు చనిపోతే దహన ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు చెల్లింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీనివాస్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఉప్పలయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, సిఐటియు నాయకులు బసవ రామచందర్, బానోతు లక్ష్మణ్, గార ఉపేందర్, సోమారపు వెంకన్న, పంతం యాదగిరి, పాలకుర్తి నియోజకవర్గం లోని మండలాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ భారీపై ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు






వరంగల్ 11 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ ఎస్ ఎన్ ఎం క్లబ్ వద్ద అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో తూర్పు జర్నలిస్టులపై పరుష పదజాలంతో దూషించిన వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి భారీ పై చర్యలు తీసుకోవాలంటూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ బాధ్యులు,పలు జర్నలిస్టులు సంఘాల నాయకులు సోమవారం నాడు సీపీకి ఫిర్యాదు చేశారు. వరంగల్ నుండి హనుమకొండ ప్రెస్ క్లబ్ కి భారీగా తరలివెళ్ళిన తూర్పు జర్నలిస్ట్ లు,ప్రెస్ క్లబ్ సభ్యులు, నల్ల బ్యాడ్జిలతో డిసిపి భారీ కి వ్యతిరేకంగా జర్నలిస్టులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని నిరసన తెలిపారు. వరంగల్ ప్రెస్ క్లబ్ నుండి 250 మంది జర్నలిస్టులతో కలిసి ర్యాలీగా తరలి వెళ్లి పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్దకు చేరుకుని డిసిపి భారీపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ బాధ్యులు, వివిధ సంఘాల యూనియన్ నాయకులు ,పలు జర్నలిస్టులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ కి మెమోరాండం అందజేశారు.

ఈ విషయంపై స్పందించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా యూనియన్ నాయకులు పలు జర్నలిస్టు బృందాలతో కలిసి చర్చలు జరపగా అయన సరిగా స్పందించకపోవడంతో.. జర్నలిస్టు నాయకులు సంతృప్తి చెందక సెంట్రల్ జోన్ డిసిపి భారీపై ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో డిసిపి భారీపై విడివిడిగా ముగ్గురు జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో T.U.W.J(I.J.U) అధ్యక్ష కార్యదర్శులు శ్రీ రామ్ రామచందర్,మట్టా దుర్గా ప్రసాద్,యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు మిద్దెల రంగనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాడి పెల్లి మధు, I.J.U హన్మకొండ జిల్లా ప్రధనకార్యదర్శి తోట సుధాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ ఆడేపు సాగర్ T.U.W.J (143) రాష్ట్ర ఉపాధ్యక్షులు B.R. లెనిన్,జిల్లా అధ్యక్షుడు కక్కర్ల అనిల్,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిన్నా శివకుమార్, గడ్డం కేశవమూర్తి, తుమ్మ శ్రీధర్ రెడ్డి ,ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాదికారి బోళ్ళ అమర్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కృష్ణ మోహన్, పెద్దిష్ , ప్రెస్ క్లబ్ కమిటీ బాధ్యులు బొడిగే శ్రీనివాస్,గోకారపు శ్యామ్, అల్లం రాజేష్ వర్మ,వలిషెట్టి సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, ఎండీ.నయీం, వేణు గోపాల్,శ్రీకాంత్, వరంగల్ తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కొరుకొప్పుల నరేందర్, బండి రవి, త్రినగరి జర్నలిస్ట్ సంఘాల నాయకులు, జర్నలిస్ట్లు పాల్గొన్నారు.



## ఘనంగా గిర్మాజీపేట్ బొడ్రాయి 13వ వార్షికోత్సవ మహోత్సవం

వరంగల్ (వాయిస్ టుడే) సోమవారం 11-03-24 రోజున ఉదయం 26 వ డివిజనల్ లో ని గిర్మాజీ పేట బొడ్రాయి ప్రాంతంలో ఈరోజు 13వ వార్షికోత్సవ మహోత్సవం గిర్మాజీపేట్ బొడ్రాయి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. 13 సంవత్సరాల క్రితం చారిత్రాత్మక, ప్రాచీన మహిమాన్వితమైనటువంటి ఈ గిర్మాజీపేట్ బొడ్రాయి పునరుద్ధరణ కార్యక్రమం బొడ్రాయి పురప్రముఖుల చేత నిర్వహించడం జరిగింది

అనంతరం ప్రతి ఏడు అంగరంగవైభవంగా ఈ వార్షికోత్సవ మహోత్సవాలు ఈ ప్రాంతంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. అందులో భాగంగా ఈ రోజు 13వ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొదటగా బొడ్రాయి శీతలాంబ అమ్మవారి కి పంచామృతాభిషేకం, హోమం, అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం వేద పండితుల చేత నిర్వహించడం జరిగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గిర్మాజీ పేట బొడ్రాయి ఉత్సవ కమిటీ ప్రతినిధులు పెరుమాండ్ల పుల్లయ్య గౌడ్, పెరుమాండ్ల సురేష్ గౌడ్ , పడాల నర్సింగరావు, కోలా రమేష్ , కూచన రాజకుమార్, సోమరాతి సత్యనారాయణ, వేముల సోమేశ్వర్ , కోల సురేష్ , ఆడెపు సుధాకర్ ,కోల కిరణ్ ,,వేముల శ్రీధర్, కూచన క్రాంతి కుమార్, బోడకుంట్ల సాంబయ్య,ఆడెపు సంతోష్, వేముల పవన్,కూచన వినోద్ కుమార్, సోమ రాతి విజయ్ భరత్, బూర. రత్న సాగర్ ,పి.భరత్, బబ్లూ,యస్. రమేష్, కె.అరుణ్ రామ రాజేశ్వరరావు వెంగళ నరహరి ఆడెపు ప్రసాద్ రామ భాస్కర్ వెంగళ సతీష్ బిల్డర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. గిర్మాజీ పేట ప్రాంత భక్తులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### - భవన నిర్మాణ కార్మిక నాయకులు కోలా ఆంజనేయులు



మునగాల మార్చి 12 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన మహిళ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భవన నిర్మాణ కార్మిక కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి , జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్మికులకు ప్రత్యేక కోటా కేటాయించాలని మునగాల మండల భవన నిర్మాణ కార్మిక నాయకులు కోల ఆంజనేయులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ



మునగాల మార్చి 12 (వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 నుండి 2005 వరకు తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పని చేసి పదవీ విరమణ పొందిన ఎస్ కే జానీ మియా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సీతారామరాజు ఉపాధ్యాయులు ఎస్ .కే అబ్దుల్ సత్తార్, ఎస్. కే ఫాతిమా బేగం, వి. గోవర్ధన్, వై. జ్యోతి, ఎస్.కె జాఫర్, విద్యా భవాని, నారాయణరెడ్డి, పద్మ, ఉషారాణి లు పాల్గొన్నారు.




## ప్రగతిశీల మహిళా సంఘం (POW) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం (POW) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. గోదారి హాజరై ప్రసంగించారు. బి. నాగమణి అధ్యక్షత వహించగా గ్రామ తాజా మాజీ సిర్ప. సర్పంచ్ సి.పి.ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ లు మాట్లాడారు. మహిళా సంఘం జిల్లా నాయకులు నర్సక్క, బీపాషా బేగం, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకురాలు రెహానా బేగం, భీమయ్య, రుక్మా, కవిత,సావిత్రి, పోసాని,గంగామణి, లక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్‌లో కాంగ్రెస్ అఖండ విజయం తధ్యం

## చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్!



చేవెళ్ల...మార్చి11(వాయిస్ టుడే) చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గమ్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తథ్యమని చేవెళ్ల అసెంబ్లీ ఇంఛార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం నాడు చేవెళ్ల లోని కే జీ అర్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విచ్చేసిన ఈ సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన భీమ్ భరత్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇప్పటికే ప్రజలు దేశ వ్యాప్తంగా గత పదేళ్లలో బీజేపీ దోపిడీ పాలన తో విసిగి పోయారని, ఆ క్రమంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ని చేవెళ్ల తో పాటు దేశ వ్యాప్తంగా భారీ ఆధిక్యత తో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. తప్పుడు వాగ్దానాలతో , ప్రజల ఆస్తులను భారీగా కార్పొరేట్లు కు దో చిపెట్టిన విషయాన్ని ప్రజలు గమనించారని తెలిపారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని స్థితి లో ఇటు రాష్ట్రం లో బి ఆర్ ఎస్, దేశం లో బీజేపీ లు ఉన్నాయని అన్నారు. అదే క్రమం లో గడచిన మూడు నెలల్లో నే కాంగ్రెస్ ఇచ్చిన హామీల నేరవెర్పుకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించారని భీమ్ భరత్ అన్నారు. ఇక బీజేపీ విషయానికి వస్తే దేశాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి చివరికి చేసిన అభివృద్ధి చెప్పుకోలేక మతం పేరుతో ఓట్లు అడుక్కునే నీచ స్థాయికి దిగా జారడం శోచనీయం అన్నారు. కనుక ఈ విషయాలను కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి, ప్రతి ఓటును అభివృద్ధి చేసే కాంగ్రెస్ కు చేరేలా కష్టపడి పనిచేయాలని కోరారు. కష్టించి పనిచేసే ప్రతి కార్య కర్త వెనుక తాను అండగా నిలబడతా నని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పా ల్గొని విజయవంతం చేసినందుకు వారికి పేరునా భీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహా రెడ్డి, టీ పి సీసీ ఉపాధ్యక్షులు పలుగుట్ట జనార్దన్ రెడ్డి ,రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ చ్చింపుల సత్యనారాయణ రెడ్డి , టీపీసీసీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, టీ పి సీ సి మెంబర్ షాబాద్ దర్శన్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ , రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి, పి ఎ సీ స్ చైర్మన్ దేవర వెంకట రెడ్డి, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసి డెంట్ శ్రీనివాస్ చేవెళ్ళ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు తమ్మలి మాణయ్య, శంకర్ పల్లి మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, నవాబు పేట మండల అధ్యక్షుడు వెంకటయ్య , షాబద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి , చేవెళ్ళ మహిళా మండల అధ్యక్షురాలు అశ్విని, రామ్ రెడ్డి, వెంకట రెడ్డి , బద్రప్పన్ , ప్రతాప్ రెడ్డి , శ్రీనివాస్, మరియు చేవెళ్ళ అసెంబ్లీ నియోజక వర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు నియోజక వర్గ అన్ని గ్రామాల సర్పంచ్లు ,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు జెడ్పీ టీసీలు మహిళా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు. భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్‌గా కుసురో పాషా

హనుమకొండ 11 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) హైదరాబాదులోని హజ్ భవన్ లో హజ్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న కుస్రో పాషా కి వరంగల్ నగరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అయూబ్ కార్పొరేటర్ ఫురా?న్ ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ రిపోర్టర్ల సంఘం అధ్యక్షులు మహమ్మద్ సాజిద్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ రవి, 13వ డివిజన్ సీనియర్ నాయకులు కుద్దూస్, 31 డివిజన్ సీనియర్ నాయకులు షబ్బీర్ కలసి ఇటీవల హజ్ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరిస్తున్న కుష్రోపాషా కి శుభాకాంక్షలు తెలిపినారు. ఇటీవల వక్స్ బోర్డ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అజమతుల్లా హుస్సేన్ ని కూడా కలసి రానున్న పవిత్ర మాసమైన రంజాన్ మాసం గురించి ప్రత్యేకమైన ఏర్పాటు చేయమని కోరుతూ అదేవిధంగా వరంగల్ నగరంలోని ఈద్గాలు గ్రేవ్ యార్డ్స్ గురించి నిధులతో పాటు వాటి నూతన కమిటీలు ఏర్పాటు చేయమని కోరడం జరిగింది ఎన్నో ఏండ్ల వక్స్ భూములను అన్యాక్రాంతం నుంచి కాపాడాలని అట్టి భూముల మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని వరంగల్ నగర పక్షాన కోరడం జరిగినది. అనంతరం అజ్మతుల్లా మాట్లాడుతూ ఇట్టి విషయాలపై తగిన చర్యలు తీసుకొని వక్స్ భూములు కాపాడుతామని అదే విధంగా స్థానిక శాసనసభ్యులను చర్చించి నూతన కమిటీలను ఏర్పాటు చేస్తానని అన్నారు.



## భౌతికకాయానికి పూలమాలలు వేసినా మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట(వాయిస్ టుడే) దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన మాజీ PACS చైర్మన్ బీరం గురువారెడ్డి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, మండలం పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ పార్టీ నేతలు, తదితరులు ఉన్నారు.



## ఎస్ ఎఫ్ సి స్పెషల్ గ్రాండ్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీటీసీ రమాబాయి మైబు సింగ్ రాథోడ్.

నర్సంపేట(వాయిస్ టుడే ) ఎస్ ఎఫ్ సి 2021-2022 స్పెషల్ గ్రాండ్ మండల ప్రజాపరిషత్ చెన్నారావుపేట నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను ఈ రోజు చెరువు కొమ్ము తండాలో ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఉమ్మడి ఎల్లయ్యగూడెం ఎంపీటీసీ,మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రమాబాయి మైబు సింగ్ రాథోడ్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఉమ్మడి ఎల్లయ్యగూడెంలో సిడిఎఫ్ నిధులతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం కానున్నాయి. అదేవిధంగా ఎమ్మెల్యే సహకారంతో చెరువు కొమ్ము తండాలో ఐదు లక్షల సిసి రోడ్డును త్వరలో ప్రారంభం చేయనున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ మేరకు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దొంతి చొరవతో ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేయడం ఎంతో సంతోషకరమని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెరువుకొమ్ము తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య రాందాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ సాంబరాజు చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సు నాయక్,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్,మాజీ వార్డ్ సభ్యులు వస్రాం నాయక్,అరుణ రవి నాయక్,సాంక్రియ,జయ బాబు, రవి నాయక్,స్వామి నాయక్,నరేష్, నౌష నాయక్,లక్ష్మణ్, శ్రీను నాయక్, రాజు, గ్రామ సిబ్బంది మంగీలాల్, అనుకు తదితరులు పాల్గొన్నారు.



## బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం

### వినతులు స్వీకరించిన అదనపు కమీషనర్,వివిధ విభాగాల ఉన్నతాధికారులు

వరంగల్ 11 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ లో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి దరఖాస్తు లు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెంది అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ లో 17, హెల్త్ & సానిటేషన్ 08, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)11. 4.టౌన్ ప్లానింగ్ విభాగం లో 22 గాను మొత్తం 58 వినతులు ప్రజలనుండి స్వీకరించరు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న,ఎస్.ఈ.లు కృష్ణ రావు,ప్రవీణ్ చద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, సెక్రెటరీ విజయ లక్ష్మి,హెచ్ ఓ రమేష్,డిప్యూటీ కమిషనర్లు రవీందర్,కృష్ణారెడ్డి, డి సి పి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 12 మార్చి, 2024



## పెద్దలింగాపూర్ గ్రామంలో వరి పంటకు నిప్పు పెట్టిన రైతన్నలు

ఇల్లంతకుంట (వాయిస్ టుడే): ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో రైతులు ఎండిన వరి పంటకు నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండిన వరి పంటలకు నిప్పు పెట్టిన రైతులను మండల యువజన సంఘాల అధ్యక్షుడు బెంద్రం తిరుపతి రెడ్డి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు ఒక ఎకరానికి నలభై వేల రూపాయలు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని వారికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఎండిన పంటకు నిప్పు పెట్టి నిరసన తెలిపిన అమ్ముల అశోక్, మహేష్, గంట మల్లేష్, రవి పర్శరాములు తదితరులు ఉన్నారు




## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్‌తో హుస్నాబాద్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్

హుస్నాబాద్ (వాయిస్ టుడే): త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్‌తో హుస్నాబాద్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సతీష్ మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ గురించి ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరుగుతుందన్నారు, పార్లమెంట్ ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ దానిని

వినియోగించుకోవాలని సూచించారు, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తి కి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపినారు

హుస్నాబాద్ ఏసిపి సతీష్, సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శీను, ఎస్ఐలు మహేష్, వివేక్, తిరుపతి, దామోదర్, షేక్ యూనస్ అహ్మద్ అలీ, నాగరాజు, డివిజన్ పోలీస్ సిబ్బంది, కేంద్ర సిఐఎస్ఎఫ్ బలగాలతో కలసి హుస్నాబాద్ పట్టణం అంబేద్కర్ సర్కిల్, అక్కన్నపేట రోడ్డు, మల్లె చెట్టు చౌరస్తా, కరీంనగర్ రోడ్, వరంగల్ రోడ్, సిద్దిపేట రోడ్డు, హుస్నాబాద్ మార్కెట్ రోడ్, ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు, తదితర ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది

## గుడి స్థలం కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి


ప్రజావాణి
Office of the District Collector

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 11 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రవీంద్ర నగర్ సర్వేనెంబర్ 170 బుధకాలన్ శివారులో విలువైన ప్రభుత్వ భూమిని, హిందువులకు సంబంధించిన భూలక్ష్మి, మహాలక్ష్మి, ఎల్లమ్మ దేవాలయ స్థలాలను దాదాపు 5 ఎకరాలను కాంట్రాక్టర్ బస్తికి చెందిన వ్యక్తి ఆక్రమించాడని ఆరోపిస్తూ అతనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఎండి మహబూబ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. అతను ఐదు ఎకరాల దేవాలయ స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా మున్సిపాలిటీ నుండి సెల్ఫ్ అసెస్మెంట్ హోల్డర్ ఆఫ్ ప్రిమిసెస్ టెంపరరీ నెంబర్ సైతం కూడా పొందినట్లు, తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఆర్డర్ తెచ్చుకున్నట్లు మహబూబ్ ఫిర్యాదులో ఆరోపించాడు. ఈ విషయంపై గతంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఆర్డీవోలకు ఫిర్యాదు చేయడం జరిగిందని అయినప్పటికీ వారు పట్టించుకోలేదన్నారు. కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన అట్టి వ్యక్తి పొందిన ఇంటి నెంబర్ ను రద్దుచేసి, అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకొని, అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని మహబూబ్ కోరాడు.

## పాఠశాల ఆవరణలో మట్టి పోయించి చదును చేయించిన ఎంపిటిసి బొమ్మెన హరీష్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 11 2024 (వాయిస్ టుడే) : ఘనపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అవరణ మొత్తం రాళ్ళు తేలి విద్యార్థులకి నడవటానికి ఇబ్బందికరంగా ఉందని గ్రామ పెద్దలు, యువకులు స్థానిక గొల్లపల్లి ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో పాఠశాల ఆవరణలో "మట్టి పోయించి చదును" చేయించటం జరిగింది. సమస్య దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించిన హరీష్ కి గ్రామ పెద్దలు యువకులు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

# భద్రాచలం బహిరంగ సభలో రేవంత్ వరాల జల్లు



**ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు**

**తెలంగాణవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం**

**పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు...**

**డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి**

**ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం...**

**ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 11): తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని, ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని, వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.

### వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి..

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్‌రూం ఇల్లు ముద్దు.. కోడకు, కోడలు, పండగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెలోనో, వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని, ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచి, ఎమ్పీటీసీ, జడ్పీటీసీ, రెండు సార్లు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు, అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్‌ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలు, అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, కోటీశ్వరులకు ఇవ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నంచేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని, ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని, ఆయన ఆయన మంచి మంచి డ్రెస్‌లు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీనాయకులు ఓట్లు వేయించుకోవచ్చని, అక్కడ తాము ఓట్లు అడగమని, అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. కానీ పెట్టుబడి దక్కక లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం తుపాకీ తూటాలు పేల్చి రైతులను బలి తీసుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా 15 పైసలైనా వేయలేదని ఆయన విమర్శించారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు.

### 92 రోజుల్లోనే....

తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్‌ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. అధికారంలోకి రాగానే దానిని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు...

### భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు...

కాంగ్రెస్‌కు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా,ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్‌కు ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదని, కేసీఆర్ మాయమాటలకు లొంగలేదని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కోరారని, రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి 500 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్లమంజూరు పత్రాలు అందజేశారు.

### యాదగిరిగుట్ట, భద్రాచలం ఆలయాల్లో ముఖ్యమంత్రి పూజలు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూజలు చేశారు.

## ఘనంగా గృహ లక్ష్మీ కార్యక్రమం ప్రారంభం



ధర్మపురి : మార్చి 11 (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లాలోని వెల్గటూర్ మండలం లోని స్తంభం పల్లి గ్రామంలో గల స్థానిక ఆర్యా వైశ్య యువజన సంఘ నాయకుడు అవ్వ సాయి కృష్ణ వారి స్వగృహం యందు సోమవారం రోజు ఉదయం వేళలో గృహ లక్ష్మీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అవ్వ సాయి కృష్ణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సోమవారం రోజు మా ఇంటికి విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చి రెండు వందల యూనిట్ల లోపు గృహ అవసరాల నిమిత్తం వాడిన కారణంగా మాకు జీరో బిల్లు ఇచ్చినందుకు సంతోషం అని తెలుపుతూ.. అర్హులు అయినా ప్రతి ఒక్కరికీ జీరో బిల్లు ఫ్రీ గృహ జ్యోతి పథకం అమలు సూపర్ సక్సెస్ అని ఈ సూపర్ సిక్స్ ఆరు గ్యారంటీల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది అని వారు తమ సంతోషంను వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, స్తంభం పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాషా శ్రీధర్, యాదవ సంఘము గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకుడు యాగండ్ల గంగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు హరి ప్రశాంత్, మాజీ వార్డ్ సభ్యుడు తోగిటి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివ కుమార్, వెంకన్న, రాజన్న, సూరయ్య, రాజి రెడ్డి, కమలాకర్, ఆర్యా వైశ్య సంఘము వెల్గటూర్ మండల శాఖ సీనియర్ నాయకుడు అవ్వ రాజన్న, అవ్వ లింగన్న లతో పాటు, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



యాదగిరి గుట్ట పర్యటన కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డితో,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ ప్ బీర్ల ఐలయ్యలతో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. - భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## బీఐఎస్ ప్రమాణాలపై విద్యార్థులకు అవగాహన



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 11 2024 (వాయిస్ టుడే) : వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత ప్రమాణాలు సూచించే బీఐఎస్ పై అవగాహన ఉండాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బీఐఎస్) ప్రతినిధులు కవిలత, జయశ్రీ విద్యార్థులకు సూచించారు. సోమవారం బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వినియోగదారుల వ్యవహారాలు,ఆహారాలు, ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు రాత పరీక్షలో విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందించారు.